తెలుగు మాసపత్రిక

# కమలవాణి
# KAMALAVANI

రూ.25/-
పేజీలు : 52
సంపుటి : 27 సంచిక : 2 ఫిబ్రవరి 2026



- కృత్రిమ మేధతో నవ శకానికి నాంది

ఏఐ సమిట్ 2026

- జోన్‌ల వారీగా ప్రశిక్షణ కార్యక్రమాలు



- ప్రజల గొంతుకే - భాజపా గళం

జనతా వారధి



# జోన్‌ల వారీగా ప్రశిక్షణ కార్యక్రమాలు





















తెలుగు మాసపత్రిక

# కమలవాణి

KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 2 ఫిబ్రవరి 2026

లోపలి పేజీల్లో


- బ్లూ ఇకానమీ మిషన్‌కు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం 4
- ఏపీ అభివృద్ధికి పెద్దపీట 8
- దళితుల అభ్యున్నతే భాజపా లక్ష్యం 12
- రాజకీయాల్లో మహిళా సాధికారతకు బీజేపీ పెద్దపీట 14
- జాతీయ భావంతో మైనార్టీలు ముందుకుసాగాలి 16
- దేశ ఆర్థికాభివృద్ధికి కీలక మైలురాయి 20
- ఘనంగా దీనదయాళ్ సమర్పణ దివస్ 22
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కూటమి పార్టీల నిరసన 24
- శిక్షణ ద్వారానే సంస్థాగతంగా బలోపేతం 26
- పూర్తయిన జోన్‌ల వారీ ప్రశిక్షణ సమావేశాలు 28
- మన్ కీ బాత్ వీక్షణ ప్రతిఒక్కరి బాధ్యత 30
- దక్షిణాదిలో భాజపా ప్రభంజనం ఖాయం 32
- పాక్స్‌సిలికా కూటమిలో చేరిక 34
- విశ్వవేదికపై సత్తా చాటిన భారత్ 36
- కృత్రిమ మేధతో నవశకానికి నాంది 38
- ప్రధాని మోడీ మలేషియా పర్యటన 40
- భారత్‌లో బ్రెజిల్ అధ్యక్షుడి పర్యటన 42
- ప్రధాని మోడీ ఇజ్రాయేల్ పర్యటన 44
- సాంకేతిక భవిష్యత్తుకు మార్గదర్శనం 46
- భారత్ – నేపాల్ సంబంధాలపై షా ప్రభావం 48


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్
Kamalavani 2017@ gmail.com

Published and Printed by
NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

# జవాబుదారీ రాజకీయాలకే విజయం

2026 బడ్జెట్ సమావేశాల తొలి దశ భారత రాజకీయాల్లో రెండు భిన్న ధృవాలను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. ఒకవైపు అభివృద్ధిని వేగవంతం చేయాలని శ్రమిస్తున్న ప్రభుత్వం, మరోవైపు కేవలం అడ్డంకులు సృష్టించడమే లక్ష్యంగాపెట్టుకున్న ప్రతిపక్షం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డైనమిక్ నాయకత్వంలో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంగా దేశం దూసుకుపోతోంది. ఈ సంస్కరణల గురించి చర్చించాల్సిన ప్రతిపక్షాలు, సభలో నాటకీయతకు, గందరగోళానికి ప్రాధాన్య తనివ్వడం విచారకరం.

గత పదకొండేళ్లుగా మోదీ ప్రభుత్వం 'సేవ, సంకల్పం, సమర్పణ' మంత్రంతో పాలన సాగిస్తోంది. వస్తు సేవల పన్ను అమలు, రికార్డు స్థాయి మౌలిక సదుపాయాలకల్పన, జన్ ధన్-ఆధార్-మొబైల్ అను సంధానంతో డిజిటల్ విప్లవం, ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం వంటివి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనాలు. పీఎం గతిశక్తి, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేశాయి.

2026 బడ్జెట్‌లో మూలధన వ్యయం, ఎంఎస్ఎంఈలు, రైల్వే, డిజిటల్ మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు. అయితే, ఇంతటి కీలకమైన బడ్జెట్‌పై అర్థవంతమైన చర్చ జరపడానికి బదులుగా, ప్రతిపక్షాలు సభా ప్రాంగణంలో నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించాయి. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో అనవసర ఆందోళనలను సృష్టించే ప్రయత్నం చేశాయి. స్పీకర్ శ్రీ ఓం బిర్లాను లక్ష్యంగా చేసుకుని, పార్లమెంటు గౌరవాన్ని తగ్గించేలా ప్రతిపక్షాలు వ్యవహరించాయి. జవాబుదారీతనం కోసం ఉండాల్సిన పార్లమెంటరీ సాధనాలను, కేవలం పతాక శీర్షికల కోసం వాడుకోవడం దురదృష్టకరం.

సభలో నిరంతరం క్రమశిక్షణను ఉల్లంఘించిన సభ్యులపై చర్యలు తీసుకోవడంద్వారా పార్లమెంటు గౌరవాన్ని కాపాడాల్సి వచ్చింది. ప్రజలు కోరుకునేది చర్చను మాత్రమే, అరాచకాన్నికాదు. దేశ ప్రగతిని ఇలాంటి అడ్డంకులు ఆపలేవు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అడ్డంకులు సృష్టించే రాజకీయాలు మీడియాలో చర్చకు రావచ్చు, కానీ ప్రభుత్వం సాధించిన ఫలితాలే భవిష్యత్తులో నిజమైన గుర్తింపును తెస్తాయి. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్" అనే బీజేపీ నినాదానికి అనుగుణంగా, ప్రభుత్వం మాటల కంటే చేతలపైనే దృష్టి సారిస్తోంది. పనితీరు రాజకీయాలు ఎప్పటికీ గెలుస్తాయని, ప్రతిబంధకాలను సృష్టించే రాజకీయాలు పదే పదే ఓటమిని చవిచూస్తాయని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# భారత బ్లూ ఇకానమీ మిషన్‌కు ఆంధ్రప్రదేశ్ నాయకత్వం




పెంచుతుందని, నీలి సముద్ర దేశంగా భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారు. పొడవైన తీరప్రాంతం, సుస్థిర ఆక్వాకల్చర్ వ్యవస్థ కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈచర్యల ద్వారా గణనీయ ప్రయోజనం పొందుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

జలాశయాల ఆధునీకరణ, తీరప్రాంతంలో మత్స్యరంగ మౌలిక సదుపాయాలు, కోల్డ్ చైన్ నెట్‌వర్క్‌లు, ప్రాసెసింగ్ సౌకర్యాలను బలోపేతం చేయడం ద్వారా సమగ్ర సముద్ర ఆర్థిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విధానం జీవనోపాధి, ఎగుమతులు, సరుకు రవాణా, విలువ జోడింపులను అనుసంధానిస్తూ తీర

## విజయవాడలో మీడియా సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్

ఇతర తీరప్రాంత రాష్ట్రాలతో కలిసి భారత బ్లూ ఇకానమీ పరివర్తనకు ఆంధ్రప్రదేశ్ మార్గదర్శనం చేస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, ఎర్త్ సైన్సెస్, ఎమ్ వోఎస్ పీఎమ్‌వో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి (స్వతంత్రబాధ్యత) డాక్టర్ శ్రీ జితేంద్ర సింగ్ ఈ రోజు వ్యాఖ్యానించారు. బ్లూ ఇకానమీని జాతీయ ప్రాధాన్య లక్ష్యంగా రూపొందించాలని ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ... మత్స్య సంపద, సముద్ర ఎగుమతులు, తీరప్రాంత మౌలిక సదుపాయాలు, సముద్ర ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను భారత దీర్ఘకాలిక వృద్ధి వ్యూహంలో కేంద్రంగా ఉంచడం ద్వారా 2026 –27 కేంద్ర బడ్జెట్ ఈ దార్శనికతకు దృఢమైన రూపాన్ని ఇస్తుందని మంత్రి తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లను ఉద్దేశించి కేంద్ర మంత్రి ప్రసంగించారు. 2047 వికసిత్ భారత్‌కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌గా 2026 –27 కేంద్ర బడ్జెట్‌ను ఆయన అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి సమయంలోనూ భారత్ సుస్థిరత, స్పష్టత, స్థిరమైన పెట్టుబడి ఆధారిత వృద్ధి మార్గాన్ని ఎంచుకుందని ఆయన తెలిపారు. మత్స్య సంపద, సముద్ర అభివృద్ధితో ప్రారంభించి, భారత ప్రత్యేక ఆర్థిక మండలిలో లోతైన సముద్ర ప్రాంతంలో చేపల వేటను అనుమతించడం, విదేశీ ఓడరేవుల్లో చేపల పెంపకాన్ని ఎగుమతులుగా గుర్తించడం వల్ల మత్స్యకారుల ఆదాయ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ విధాన మార్పు ఆహార భద్రతను బలపరుస్తుందని, ఎగుమతి రంగంలో పోటీతత్వాన్ని ప్రాంత రాష్ట్రాలను జాతీయ ఆర్థిక వ్యవస్థకు వృద్ధి చోదకాలుగా చేస్తుందన్నారు.

దేశవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్న వ్యూహాత్మక పారిశ్రామిక కారిడార్లతో బ్లూ ఎకానమీ మిషన్‌ను మంత్రి అనుసంధానించారు. ఆంధ్రప్రదేశ్‌లో రేర్ ఎర్త్, క్రిటికల్ మినరల్స్ కారిడార్ రాష్ట్రాన్ని తదుపరి తరం తయారీ, పునరుత్పాదక ఇంధన విభాగాలు, అధునాతన పదార్థాల రంగాల్లో ముందంజలో ఉంచుతుందని తెలిపారు. దీం



తో పాటు తూర్పు తీరంలోని పారిశ్రామిక కారిడార్ల లాజిస్టిక్స్ ఏకీకరణను బలోపేతం చేస్తాయనీ, ప్రపంచ సరుకు రవాణా భాగస్వామ్యాన్ని మెరుగు పరుస్తాయని కేంద్ర మంత్రి వివరించారు.

అభివృద్ధి చెందుతున్న రంగాల గురించి ఆయన ప్రస్తావిస్తూ, పరిశుద్ధ ఇంధన పరివర్తనకు కీలకమైన పదార్థాల సంగ్రహణ, ప్రాసెసింగ్ తయారీ గురించి వివరించారు. ఈ పదార్థాలను పంపిణీ చేయడానికి సమగ్రమైన, పరస్పర అనుసంధానితమైన, పెరుగుతున్న డిజిటలైజ్డ్ నెట్‌వర్క్ ఏర్పాటు చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సుస్థిర, వ్యూహాత్మక కార్యకలాపాలతో కూడిన ప్రత్యేక కారిడార్ల అభివృద్ధి ద్వారా భారత సముద్ర, ఎగుమతి లక్ష్యాలు సాకారం అవుతాయి. ఓడరేవులు, కంటైనర్ తయారీ, రైలు కనెక్టివిటీ, పారిశ్రామిక క్లస్టర్ల ఏకీకరణతో తీరప్రాంతాలను తయారీ కేంద్రాలతో అనుసంధానిస్తూ ఒక సజావైన ఆర్థిక నిర్మాణం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

అమరావతికి మౌలిక సదుపాయాల మద్దతు, మూలధన పెట్టుబడుల విస్తరణ, పోల వరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిరంతర మద్దతు గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావించారు. దీర్ఘకాలిక ఉత్పాదకత, నీటి భద్రతకు పునాదిగా ఈ పెట్టుబడులను ఆయన అభివర్ణించారు. వ్యవసాయం, అధిక విలువ కలిగిన తోట పంటలు, ఎమ్ఎస్ఎమ్ఈ వృద్ధి నిధులు, మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాల వ్యాపారాలను సమ్మిళిత అభివృద్ధిలో కీలకమైన భాగాలుగా బడ్జెట్ విధాన ప్రణాళికలో పేర్కొన్నట్లు ఆయన వివరించారు. ఉత్పాదకత, సమర్థత, సమ్మిళిత త్వాన్ని మిళితం చేస్తూ, అధిక స్థాయి మూలధన వ్యయాన్ని కొనసాగిస్తూ బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణను నిర్ధారిస్తోందని ఆయన అన్నారు. మత్స్య సంపద, ఓడరే వులు, పారిశ్రామిక కారిడార్లు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ముడి ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులను తయారు చేయు కార్యకలాపాలు, వ్యవసాయ ఎగుమతుల్లో విస్తరించిన ఆంధ్రప్రదేశ్ పాత్ర... భారత్ వృద్ధి ప్రయాణంలో కీలకంగా మారిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం,



ఎగుమతి ఆధారిత, ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారడం దిశగా 20 26-27 కేంద్ర బడ్జెట్ భారత్‌ను నిర్ణయాత్మకంగా ముందుకు నడిపిస్తుందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తీర ప్రాంత రాష్ట్రాలు బ్లూ ఎకానమీ మిషన్‌కు నాయకత్వం వహిస్తున్నాయనీ, పారిశ్రామిక కారిడార్లు అధునాతన తయారీని నడిపి స్తున్నా యని ఆయన తెలిపారు. వికసిత్ భారత్ 2047 దిశగా భారత ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా నిలిచిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మౌలికసదపాయాలకు పెద్ద పీట : మాధవ్

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, ఈ బడ్జెట్‌లో రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం గట్టి మద్దతు ప్రకటించిందని తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 40,000 కోట్లతో దేశవ్యాప్త హబ్ ఏర్పాటులో ఏపీకి కీలక పాత్ర ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ టెక్నాలజీల రాజధానిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నగరాల అభివృద్ధికి తొలిసారిగా బాండ్ల విధానాన్ని బడ్జెట్లో ప్రస్తావించారని చెప్పారు. తీర ప్రాంతాల్లో లభించే అరుదైన ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఉత్పాదకత, స్థితిస్థాపకత, సమ్మిళిత అభివృద్ధి ఈ మూడు స్తంభాలపై నిర్మితమైందన్నారు. వ్యవసాయం, మత్స్య ఉత్పత్తుల్లో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని, దీనిని బ్లూ ఎకానమీ ద్వారా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కోకో ఉత్పత్తిలో ఏపీ (40%) ఇప్పటికే ముందుందని, కొబ్బరి సాగులో ఇతర రాష్ట్రాల తరహాలో ప్రోత్సాహం ఉంటుందన్నారు. నగరాల అభివృద్ధికి నేరుగా నిధుల సేకరణ కోసం తొలిసారిగా బాండ్ల విధానాన్ని బడ్జెట్లో ప్రస్తావించారన్నారు. ప్రపంచం మాంద్యంలో ఉన్నా భారత్ 7% వృద్ధి నమోదు చేయడం ద్వారా అభివృద్ధికి నిదర్శనం అన్నారు. రవాణా, రక్షణ, గ్రామీణాభివృద్ధి రంగాలకు అత్యధిక నిధులు బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని చెప్పారు. సామాజిక సంక్షేమను దృష్టిలో పెట్టుకొని లఖ్‌పతి దీదీ పథకం ద్వారా 1.5 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఆటోమేటెడ్ వీల్ చైర్స్ పంపిణీ, మెంటల్ హెల్త్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ బడ్జెట్లో తీసుకున్నారన్నారు. 2047 నాటికి 'వికసిత భారత్' సాధించడమే ఈ బడ్జెట్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, రాష్ట్ర మీడియా ఇంచార్జి కిలారి దిలీప్, సోషల్ మీడియా- ఇంచార్జి అడుసుమిల్లి కేశవ్ కాంత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, రాష్ట్ర కార్యద ర్శి బొడ్డు నాగలక్ష్మి.. రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినే ని యామిని శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ఏపికి సముచిత కేటాయింపులు



కేంద్ర తాజా బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత కేటాయింపులు లభించాయని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ కె.రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపట్ల స్పష్టమైన దృక్పథంతో ముందుకెళ్తున్నారన్నారు. 2047నాటికి జాతీయ స్థాయిలో ఏపిని అగ్రగామిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారన్నారు. ఇందుకు కేంద్రం నుంచి కూడా అన్నిరకాల సహాయ సహకారాలందుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. రాజమండ్రికి విచ్చేసిన రామ్మోహన్ నాయుడు ఇక్కడి మీడియాతో మాట్లాడారు. రేర్‌ఎర్త్ మ్యాగ్నెట్ కారిడార్, హైస్పీడ్ రైల్వే కారిడార్‌ల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. తయారీరంగానికి కేంద్రబడ్జెట్ విశేష ప్రాధాన్యతనిచ్చిందన్నారు. బయో ఫార్మా, స్పోర్ట్స్‌గూడ్స్, ఐటి రంగాలకు గణనీయంగా కేటాయింపులు లభించాయన్నారు. ఈ ప్రతిపాదనలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూడా దోహదపడతాయన్నారు. ఉడాన్ పథకంతో సామాన్యులకు కూడా విమానయానం అందుబాటులోకి వచ్చిందన్నారు. దేశీయంగా విమానాల తయారీని కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు.

## విడిభాగాల దిగుమతిపై సుంకం తొలగింపు

విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని తొలగించిందని చెప్పారు. పోలవరం, అమరావతి, విశాఖ రైల్వేజోన్ పనులకు కేంద్రం భారీగా నిధులిచ్చిందన్నారు. రాష్ట్రంలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం 10,134కోట్లు ప్రకటించారన్నారు. అమరావతికి 1120కోట్లు మంజూరయ్యాయన్నారు. కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో కేవలం 20 మాసాల్లోనే కూటమి ప్రభుత్వం అనేక విజయాల్ని సాధించిందన్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో రాష్ట్రం మరింత నిర్లక్ష్యానికి గురైందన్నారు. దీన్ని తిరిగి గాటన పెట్టేందుకే కూటమి ప్రభుత్వానికి ఏడాది పట్టిందన్నారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం అభివృద్ధిబాట పడుతోందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు మరో 20 ఏళ్ళు కొనసాగాలన్నారు. మరోసారి రాష్ట్ర ప్రజలు పొరపాటు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళయినా ఇదీ మన రాజధాని అనిచెప్పుకునే పరిస్థితి ఇంతవరకు



ప్రజలకు లేదు. ఇప్పుడు అత్యద్భుత రాజధాని అమరావతి అందుబాటు లోకొస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. అమరావతికి కేంద్రం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల ఊబి నుంచి బయటపడేశామన్నారు. తొలిసారిగా ఈ ప్లాంట్‌కు 52 కోట్ల లాభాలొచ్చాయన్నారు. ఈ ప్లాంట్ విస్తరణకు కేంద్రం 13 వేల కోట్లు కేటాయించిందన్నారు.

## ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ :

ప్రపంచంలో మరే దేశం సాధించని ఆర్థికాభివృద్ధిని భారత్ సాధిస్తోంది. ప్రపంచం మొత్తం వృద్ధి రేటు సగటు 3.3 ఉంటే భారత్‌లో 7.4 శాతంగా ఉంది. అమెరికా వంటి దేశాలు రెండు శాతం వృద్ధితో సరిపెట్టుకుంటుంటే భారత్ మా త్రం దూసుకెళ్తోంది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక



వ్యవస్థగా రూపుదిద్దుకుంది. త్వరలోనే మూడో స్థానానికి చేరుకోనుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇదంతా ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ ఘనతగా అభివర్ణించారు. అలాగే నిర్మలా సీతారామన్ వరుసగా 9వ సారి కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం ఓ రికార్డ్‌గా పేర్కొన్నారు. మహిళలకు తమ ప్రభుత్వమిచ్చే ప్రాధాన్యతకిది అద్దంపడుతోందన్నారు.

## 'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా కేంద్ర బడ్జెట్ :

## సోమువీర్రాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

కేంద్ర బడ్జెట్ 'వికసిత్ భారత్ లక్ష్యాలు సాధించేలా ఉందని ఎమ్మెల్సీ శ్రీ సోమువీర్రాజు, ఎమ్మెల్యే శ్రీ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మౌలిక ప్రగతికిబాటలు వేస్తూ 2047 నాటికి భారత్‌ను ప్రబల ఆర్థికశక్తిగా నిలపాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఈ బడ్జెట్‌లో కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఊతం ఇచ్చేలా




ఉందన్నారు. సంస్కరణలు, సంక్షోభ నివారణ, మౌలిక ప్రగతి, దేశ భద్రత, రైతు సంక్షేమం, వికసిత గ్రామీణ భారతం, ఆర్థిక స్వావలంబన తదితర అంశాల కు ఈ బడ్జెట్ పెద్దపీట వేసిందని చెప్పారు. పర్యాటక రంగంలో ఇస్తున్న ప్రోత్సాహకాలు అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు ఊతం ఇస్తాయి. ఏడు హైస్పీడ్ కారిడార్లలో మూడు ఆంధ్ర ప్రదేశ్ మీదుగానే వెళ్తాయి. కేంద్రం ఎంపిక చేసిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉండటం వల్ల విలువైన ఖనిజాల వెలికితీత, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తుంది. ఉపాధి 125 రోజుల ప్రణాళికకు ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది. కొబ్బరి, జీడిపప్పు, కోకో రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు కోనసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఊరట నిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ అభివృద్ధికి పెద్దపీట - శ్రీనివాసవర్మ




ఏపీ అభివృద్ధి కేంద్రప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కేంద్రమంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ. ఏపీతో పాటు దేశంలో స్పష్టమైన అభివృద్ధి దిశగా, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తోందని వివరించారు. ఏపీలో స్టీల్ పరిశ్రమకు కేంద్రం చారిత్రాత్మక ప్రోత్సాహం ఇస్తోందని, అనకాపల్లిలో ఆర్సెల్లర్ మిట్టల్ గ్రూప్ ద్వారా రు.11.35 లక్షల కోట్లు పెట్టుబడితో 17.3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఈ నెలలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సామర్థ్యం 7.3 మిలియన్ టన్నులే అని, కొత్త ప్లాంట్ దానికంటే అనేక రెట్లు పెద్దవని చెప్పారు. శ్రీకాకుళంలోను 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మరో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పరిశీలనలో ఉన్నాయని. అలాగే జాతీయ రహదారులు, అమృత్ భారత్ కింద తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి సాగుతోందన్నారు. వందేభారత్ రైళ్ళు, హైస్పీడ్ రైల్వే కారిడార్‌తో రాష్ట్రానికి కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. కర్నూలు-అనంతపురం, విజయవాడ- నెల్లూరు, తిరుపతి- చిత్తూరు మీదుగా హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విశాఖ పట్నాన్ని నీతి అయోగ్ రీజియన్‌గా ప్రకటించామని, వచ్చే ఐదేళ్లలో ప్రతి ఏడాది రు.1000 కోట్లతో విశాఖ అభివృద్ధి పనులు చేపడతామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రు.12,000 కోట్లు, పోలవరానికి రు.3,300 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఉపాధిహామీ పథకంలో గత ప్రభుత్వ హయాంలో బాగా నిధుల దుర్వినియోగం జరిగిందని, ఇకపై ఎలాంటి దుర్వి నియోగం జరగకుండా పక్కాగా చర్యలు తీసుకున్నామన్నారు. రైతుల్లో, ఆయోమయం సృష్టించేందుకు వైసీపీ, కమ్యూనిస్టు పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో టీడీపీ నాయకులు సామంచి శ్రీనివాస్, అశోక్‌రాజు, గాలి పుష్పలత, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నరేష్ బాబు, నరేంద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమీ కందక్కర్ల హాబ్గా భారత్: కేంద్ర మంత్రి

రాబోవు రోజుల్లో భారత దేశం సేమీ కండక్టర్ల కు, క్వాంటమ్ టెక్నాలజీకి కేంద్రంగా మారబోతోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీభూపతి రాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. పుత్తూరులోని స్థానిక సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబిలీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో కీలక పాత్ర ఇంజనీర్లదే ఉంటుందని అన్నారు. మేక్ ఇండియా, స్కిల్ ఇండియా నినాదాలతో పారంభమయ్యే స్టార్టప్ కంపెనీలకు కేంద్రం ఊతమిస్తోందని అన్నారు. సేమీ కందక్నర్ల అభివృద్ధి 40 వేల కోట్లు బడ్జెట్లో కేటాయింపు జరిగిందన్నారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు కేంద్రం 9 వేల కోట్లను కేటాయించని ఆయన అన్నారు. యువత ప్రోత్సాహానికి ప్రభుత్వాలు పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియో



# ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం కుదిరింది. సుమారు 5 లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్-ఎబిఎన్‌పి అమలు చేసేలా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు రూ.2,432 కోట్ల మేర నిధుల విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఎబిఎన్‌పి కోసం ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎపిబిఐఎల్) పేరుతో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి)ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు, కేంద్ర కమ్యూనికేషన్స్‌శాఖ మంత్రి జ్యోతిరా దిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి-ఎపి ప్రభుత్వం మధ్య ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సిఎస్ ఎమ్‌టి కృష్ణబాబు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి, డిజిటల్ కనెక్టివిటీకి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2014-19 మధ్య




కాలంలో ఫైబర్ నెట్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, కరెంట్ పోల్స్‌పై ఫైబర్ కేబుల్స్ వేసి కనెక్టివిటీ కల్పించినట్లు తెలిపారు. 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇవ్వగా, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టిందన్నారు. దురుద్దేశంతో చేసిన నిర్వాకం వల్ల కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ కేంద్ర సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని పెంచుతామన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకో వడంలో ఇతర దేశాలకంటే మనదేశం చాలా ముందుం దన్నారు. గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రా నికి రాబోతోందని, విశాఖ నుంచి ఇతర దేశాలకు సబ్ సీ కేబుళ్ల ద్వారా డేటాను పంపే పరిస్థితి వస్తుందన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రం హోం ద్వారా పనిచేస్తున్నారని తెలిపారు.

♣♣♣

గం చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాలకు మన దేశం ప్రపంచ హబ్ గా అవతరించబోతోందన్నారు. రక్షణ రంగ ఆయుధాలను విదేశాల నుండి దిగుమతులు చేసుకునే స్థాయి నుండి మేడ్ ఇండియా నినా దంతో మనమే తయారుచేసి ఎగుమతులు చేస్తు న్నామని అన్నారు. రేపటి రోజున యువ ఇంజనీ ర్ల సహకారంతో మరింత పురోగతిని సాధిస్తామ ని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో 14వ స్థానం నుం డి 4వ స్థానానికి మన దేశం ఎదిగిందన్నారు. ఉద్యోగం కోసం చదువు కోవాలన్న ఆలోచనలు మాని మనమే పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఏపీ అభివృద్ధికి

డీఆర్డీవో సైంటిస్ట్ రామమూర్తి మాట్లాడుతూ ఆలోచనలే ఇంజనీర్లకు గుర్తింపును తీసుకు వ స్తుందని అన్నారు. పరిశోధలపై మక్కువ చూపి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపు నిచ్చారు.



# వైకాపాది కల్తీపాలన

## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఘాటు వ్యాఖ్యలు




కల్తీ మనస్తత్వం, కల్తీ పాలనతో ఎలాంటి దుష్పరిణామాలు వస్తాయో వైకాపా ప్రభుత్వం నిరూపించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవిఎన్ మాధవ్ ఆరోపించారు. దేవాలయాల వ్యవస్థను దిగజార్చే ప్రయత్నం గత ప్రభుత్వంలో జరిగిందని, సుమారు 200కు పైగా దేవాలయాలపై దాడులు జరిగినా వాటిని తుంటరి చర్యలుగా పక్కన పెట్టేశారని విమర్శించారు. దేవాలయాల్లోని వ్యవస్థలను భ్రష్టుపట్టించిన తీరుకు టీటీడీలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారమే నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనపై మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పాల సేకరణే చేయని ఒక డెయిరీ నెయ్యిని ఎలా సరఫరా చేసిందని ప్రశ్నించిన ఆయన, నెయ్యి కాని నెయ్యితో లడ్డూలు తయారు చేయడం బాధాకరమన్నారు. రసాయనాలతో ప్రసాదాలు తయారు చేయడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడడమే కాక భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీ సిందని మండిపడ్డారు. అయినా కల్తీ నెయ్యి విషయంలో వైసీపీ తనంతట తానే క్లీన్‌చిట్ ఇచ్చు కోవడం ఆశ్చర్యకరమన్నారు. రాష్ట్రంలో అన్యమతస్తుల ప్రాబల్యాన్ని పెంచి, దానిని ఓటు బ్యాంకుగా మార్చుకోవాలనే ఆలోచనతోనే గత ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. ఆగమ శాస్త్రాలను పట్టించుకోకుండా, సేవలకు భంగం కలిగించి, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. టీటీడీతో పాటు అనేక పెద్ద ప్రాజెక్టుల్లో అక్రమాలకు తెరలేపారని అన్నారు. “లడ్డూను కూడా వదలకపోవడం బాధాకరం. తప్పు మీరు చేసి.. మేం క్షమాపణలు చెప్పాలా..? ఎవరు చెప్పాలి, ఎందుకు చెప్పాలి?” అని ప్రశ్నించారు. ల్యాబ్ రిపోర్టులను పక్కన పెట్టి అబద్ధాలు రాస్తే క్షమాపణ చెప్పాలా? సింథ టిక్ నెయ్యి వాడినందుకు మేం క్షమాపణ చెప్పాలా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.250 కోట్లు చేతులు మారాయని ఆరోపించిన ఆయన, స్వామివారి ప్రసాదాలు, వ్యవస్థలు దుర్వినియోగం అయినందుకు క్షమాపణ చెప్పాలా? అన్యమతస్థులను టీటీడీ చైర్మన్లుగా నియమించినందుకు మేం క్షమాపణ చెప్పాలా? అంటూ నిలదీశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, భక్తుల విశ్వాసాలు సన్నగిల్లకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. స్వామివారి కైంకర్యాలు, ప్రసాదాలు శాస్త్రోక్తంగా, నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు. అన్ని దేవాలయాల పవిత్రత కాపాడే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో రథాలు దగ్ధమయ్యాయని, ఆభరణాలు మాయమయ్యాయని, శిరచ్ఛేదం వంటి ఘోర ఘటనలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజుల్లో వైసీపీ కండువా వేసుకున్నట్లుగా డీజీపీ మాట్లాడారని, ఆరెస్సెస్, భాజపాలపై ఆరోపణలు గుప్పించారని గుర్తు చేశారు.



# సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదికను ఎందుకు తొక్కిపెట్టారు?

## వైకాపాను ప్రశ్నించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం సరఫరా చేస్తున్నది కల్తీ నెయ్యేనని 2022 ఆగస్టులోనే సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదికలో స్పష్టంగా వెల్లడైనా సరే.. అప్పటి వైకాపా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని కేంద్ర భూగర్భ గనుల శాఖ సహాయ మంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ నిలదీశారు. అప్పట్లో ఆ నివేదికను ఎందుకు తొక్కిపెట్టారని ప్రశ్నించారు. కేవలం రసాయనాలతో కూడిన మిశ్రమాన్ని సిద్ధం చేసి, దాన్నే నెయ్యి పేరిట స్వామివారి ప్రసాదం తయారీ కోసం పంపించడం దారుణం కాదా అని ధ్వజమెత్తారు. కనీసం ఒక్క లీటరు పాలైనా సేకరించే సామర్థ్యం లేని డెయిరీకి లక్షల టన్నుల నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. తిరుపతి జిల్లా భాజపా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెయ్యిలో కల్తీ జరిగిందని అప్పటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కొనుగోలు కమిటీ సభ్యులే అంగీకరిస్తున్నారు. జంతుకొవ్వు కలవ లేదని, పామాయిల్, ఇతర రసాయనాలు కలిశాయని వారే చెబుతున్నారు. అంటే కల్తీ జరిగిందని వారు అంగీ కరిస్తున్నట్లే కదా! పరమ పవిత్రమైన ప్రసాదంలో ఏది కలిసినా అది అపవిత్రమే. భక్తుల మనో భావాలు దెబ్బ తీయటమే. వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో తయారు చేశారనేది అక్షర సత్యం. తప్పు చే సింది ఎంతటి వారైనా ఊచలు లెక్క పెట్టాల్సిందే. ఈ అంశంలో భాజపా మెతక వైఖరి అవలంబిస్తోందనడం సరికాదు. వైకాపా నేతల్లాగా మేం బూతులు తిట్టలేం. సభ్యతగా మాట్లాడటం మెతకదనం కాదు. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీదని, అందులో జంతు కొవ్వుతో పాటు మోనోగ్లిజరైడ్స్ వంటి రసాయనాలు ఉన్నాయని నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) స్పష్టంగా నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక సీఎం చంద్రబాబు లేదా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తయారు చేసింది కాదు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన 'సిట్' కేవలం నిజానిజాలు తెలుసుకోవడానికే. విచారణ పూర్త య్యాక దోషులు ఎవరైనా సరే శిక్ష తప్పదు. అప్పట్లో కొనుగోలు కమిటీలో ఉన్నవారు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నా సరే, బాధ్యత వహించాల్సిందే.



## తిరువనంతపురం కార్పొరేటర్లకు అభినందన

కేరళ రాజధాని తిరువనంతపురంలో భాజపా తొలిసారి మున్సిపల్ కార్పొరేషన్‌ను దక్కించుకోవడం ఒక అద్భుత ఘట్టమని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీని కలిసేందుకు కేరళ ఎక్స్‌ప్రెస్‌లో దిల్లీ వెళ్తున్న కార్పొరేటర్లకు విజయవాడ రైల్వేస్టేషన్‌లో భాజపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. గత 70 ఏళ్లలో కేరళ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మార్క్సిస్టుల హింసా కాండలో సుమారు 76 మంది భాజపా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తిరువనంత పురం మేయర్‌గా ఎన్నికైన రాజేష్‌పై గతంలో రెండు సార్లు హత్యాయత్నాలు జరిగాయని, డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన ఆశ మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొందిన మహిళ అని కూడా చూడకుండా ఆమెపై కూడా దాడి చేశారన్నారు. అనంతరం కార్పొరేటర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ప్రోటోకాల్ ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, బొడ్డు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# దళితుల అభ్యున్నతే భాజపా లక్ష్యం

## ఎస్సీమోర్చా జాతీయ అధ్యక్షులు లాల్‌సింగ్ ఆర్య



దళితుల అభ్యున్నతే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని భాజపా నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం విజయవాడలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్‌సింగ్ ఆర్య, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం శ్రీ లాల్ సింగ్ ఆర్య, ప్రధాన కార్యదర్శి శ్రీఎన్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో దళితుల అభివృద్ధికి కృషి చేస్తున్న పార్టీ భాజపా మాత్రమే అన్నారు. వాజ్‌పేయి హయాం నుంచి అభివృద్ధి ప్రారంభమైందన్నారు. ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి చొరవ తీసుకున్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సేవలను స్మరించారు. తిరిగి 2014 నుండి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం 'అంత్యోదయ' స్ఫూర్తి, 'సబ్ కా సాత్-సబ్ కా వికాస్' నినాదంతో దళితుల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. మోదీ కేబినెట్‌లో ఎస్సీ వర్గాలకు గణనీయ ప్రాతినిధ్యం కల్పించబడిందని చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ గౌరవార్థం ఐదు జాతీయ స్మారక చిహ్నాల నిర్మాణం (పంచతీర్థ్), ఏప్రిల్ 14ను జాతీయ ప్రాధాన్యత దినంగా నిర్వహించడం, రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రారంభించడం వంటి చర్యలను ఆయన గుర్తు చేశారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి రూ. 10 లక్షల నుండి రూ. 1 కోటి వరకు రుణ సదుపాయం కల్పిస్తూ ప్రారంభించిన స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎంతో మంది పారిశ్రామికవేత్తలయ్యారన్నారు. దళితులు అధికంగా ఉన్న గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యాభివృద్ధి కోసం పిఎం అజయ్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. దళిత యువత స్టార్టప్‌లు ప్రారంభించేందుకు వెంచర్ క్యాపిటల్ ఫండ్‌తో ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతోందన్నారు. విద్యా సాధికారత కోసం లక్షలాది మం



ది దళిత విద్యార్థులకు నేరుగా వారి ఖాతాల్లోకే స్కాలర్‌షిప్ నిధుల జమ చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య కార్మికుల భద్రత, యాంత్రీకరణ ద్వారా వారి గౌరవాన్ని కాపాడటం కోసం నమస్తే పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దళిత-గిరిజన సంక్షేమం విషయంలో బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పనతల సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 82 కోట్ల మంది పేదలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ జరుగుతోందని, ఇందులో అధికశాతం ఎస్సీ, ఎస్టీ వర్గాలేనని తెలిపారు. ఆయుష్మాన్ భారత్, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ప్రతి ఇంటికీ తాగునీటి పథకాలు పేదల జీవితాల్లో గణనీయ మార్పు తీసుకువచ్చాయని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌ను, గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతులుగా ఎన్నుకున్న ఘనత బీజేపీదేనని తెలిపారు.






## జాషువాకు జాతీయ కవి హోదా కల్పించాలి : పీ.వీ.ఎన్ మాధవ్:

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీ.వీ.ఎన్ మాధవ్ మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువాకు జాతీయ కవి హోదా కల్పించాలని కోరారు. ఆయన సాహిత్య వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలోని మాల, మాదిగ, రెల్లి వర్గాలతో పాటు గుర్తింపు పొందని సుమారు 53 ఉపకులాలకు తగిన గౌరవం, ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

1978లో ఉపకులాల వివక్షకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన ఎం. వెంకయ్య నాయుడు పాత్రను కూడా స్మరించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను యువతలో విస్తరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశ అత్యున్నత పదవి అయి న భారత రాష్ట్రపతిగా రామ్ నాథ్ కోవింద్ నియామకం ఒక చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. 2021 విస్తరణలో, 2024 తదుపరి కేబినెట్‌లో దళితులకు రికార్డు స్థాయిలో (సుమారు 12 మందికి పైగా) మంత్రి పదవులు కల్పించడం జరిగింది. వివిధ రాష్ట్రాలకు గవర్నర్లుగా దళిత నేతలను నియమించి రాజకీయ ప్రాధాన్యత కల్పించారు. మొత్తంగా, 2014-2026 కాలంలో కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, దళితులను 'ఉద్యోగాల కోసం వెతికేవారి స్థాయి నుండి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి' ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.



# రాజకీయాల్లో మహిళా సాధికారతకు బీజేపీ పెద్దపీట



## మహిళా మోర్చా సమావేశంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

భారతీయ జనతా పార్టీలో మహిళా నాయకత్వానికి లభిస్తున్న గౌరవం, ప్రాధాన్యత ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిషీధారాజు అధ్యక్షతన మహిళా మోర్చా రాష్ట్ర పదాధికారుల తొలి సమావేశం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమాధవ్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన మహిళా మోర్చా కమిటీని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ నూతన కమిటీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకాలని, ప్రతి జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఆదర్శంగా నిలుస్తున్న భాజపా మహిళా మోర్చా.. వారి నిస్వార్థ సేవాభావం, అద్భుతమైన కార్యనిర్వహణ నైపుణ్యం, ఆదర్శవంతమైన నాయకత్వ స్ఫూర్తితో ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతూ రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ దిశను నిర్దేశిస్తోందన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో మహిళా నాయకత్వానికి అత్యున్నత గౌరవం ఇస్తున్న ఏకైక పార్టీ భాజపానే అని ఆయన సగర్వంగా తెలిపారు.

సమాజంలో మహిళలే రాజకీయ పార్టీలకు నిజమైన వెన్నెముకగా మారుతున్నారని, సామాన్యుల సమస్యలను పరిష్కరించడంలో మహిళా మోర్చా ఒక ఆదర్శ వేదికగా నిలవాలని శ్రీ మాధవ్ సూచించారు. సమాజంలో ఉన్నత చదువులు చదివిన డాక్టర్లు, ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు, అలాగే నలుగురికీ ఉపాధి కల్పించే సామర్థ్యం ఉన్న ప్రతిభావంతులైన మహిళలు ఈ కమిటీలో ఉండటం పార్టీకి ఎంతో బలమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దేశంలోని మహిళలందరికీ ఎంతో గర్వ కారణమని ఆయన కీర్తించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లును (నారీ శక్తి వందన్ అధినియం) తీసుకురావడం చారిత్రక ఘట్టమని కొనియాడారు. భారతదేశ అసలైన బలం మన ప్రాచీన కుటుంబ వ్యవస్థేనని, పాశ్చాత్య దేశాల్లా కాకుండా మన సమాజంలో పదికాలాల పాటు కుటుంబమే అందరికీ సామాజిక భద్రతను ఇస్తోందని ఆయన విశ్లేషించారు. మహిళా మోర్చా కేవలం సాంప్రదాయ, పండుగ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, క్రీడలు, విద్యా సంబంధిత కార్యక్రమాలు, విస్తృత సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజకీయాల్లో మరింత చురుకుగా పాలుపంచుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మహిళలు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, స్వయంగా అసెంబ్లీ, పార్లమెంట్ టిక్కెట్లు కోరే స్థాయికి ఎదగాలని, దానికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని పిలుపునిచ్చారు.

ఇదే వేదికపై నుంచి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యా






వుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026--27 రాష్ట్ర బడ్జెట్‌పై పీవీఎన్ మాధవ్ ప్రశంసలు కురిపించారు. రూ. 3.32 లక్షల కోట్లతో అత్యంత ఆశాజనకంగా రూపొందిన ఈ బడ్జెట్.. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి సరైన దిశానిర్దేశం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గత 20 నెలల కాలంలో రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ. 14 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే చారిత్రకమని కొనియాడారు.

ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిషీధా రాజు మాట్లాడుతూ..దేశంలో మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చే ఏకైక పార్టీ భాజపానే అన్నారు. ప్రధాని మోడీని మహిళా పక్షపాతిగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, అభ్యున్నతికి అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలను వివరించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'బేటీ బచావో-బేటీ పఢావో' ద్వారా బాలికల భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోంది. పీఎం ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి కోట్లాది మంది గ్రామీణ మహిళలను పొగచూరిన వంటగదుల నుంచి విముక్తి చేశాము. పీఎం ముద్రా యోజన రుణాల ద్వారా ఎంతో మంది మహిళలు నేడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా 'లఖ్‌పతి దీదీ', 'సుకన్య సమృద్ధి యోజన' వంటి కార్యక్రమాలు మహిళలకు ఆర్థిక స్వయం సమృద్ధిని, సామాజిక గౌరవాన్ని అందిస్తున్నాయి," అని ఆమె ఉద్ఘాటించారు. మహిళలు భాజపా ప్రభుత్వం హయాంలోనే సాధికారత అందుకున్నారని, పదవులు, అధికారాలు లభిస్తున్నాయని ఇది పార్టీ మహిళా లోకానికి ఇచ్చిన గొప్పఅవకాశంగా పేర్కొన్నారు.

వేదికపై భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక, రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మలా కిషోర్, రాష్ట్ర కార్యదర్శులు బొడ్డు నాగలక్ష్మి, రోహిణి తదితర ప్రముఖ నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా రాష్ట్ర నూతన కార్యవర్గం

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని అధ్యక్షురాలు ఎం.నిషిధ రాజు ప్రకటించారు. రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షులుగా కరణం సుభాషిణి(నెల్లూరు), పాకరాణి నాగ మల్లిక (విజయనగరం), టి. విజయవాణి (తూర్పు గోదావరి), లలిత వర్రె (విశాఖపట్నం), పాలడుగు సుభాషిణి (ఎన్టీఆర్-విజయవాడ), పద్మ వర్మ అల్లూరి (పశ్చిమ గోదావరి), జిల్లేళ్ళమూడి రమాదేవి (ప్రకాశం)ని నియమించగా, ప్రధాన కార్యదర్శులుగా నద్ది నాగమల్లేశ్వరి యాదవ్ (గుంటూరు), రోహిణి వత్సవాయి (విశాఖపట్నం), పెదబల్లి సుష్మ (కడప) నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా కె. సత్యనారాయణమ్మ (అల్లూరి సీతారామరాజు), కోటి సుధ (సత్యసాయి), స్వాతి బత్తిని (నంద్యాల), చాగంటి హరిపావని (గుంటూరు), లక్ష్మి చిగురుపాటి (విజయవాడ), కానూరి శేషు మాధవి (కృష్ణా), బెల్లంకొండ విజయలక్ష్మి (ప్రకాశం)ని నియమించారు. రాష్ట్ర కోశాధికారిగా ఆర్.దేవిక చౌదరి(తిరుపతి)ని నియమించడంతో పాటు రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా కంభంపాటి మాధవి (కృష్ణా), సోషల్ మీడియా కన్వీనర్‌గా శిరీష కిరణ్(విజయవాడ) నియమితులయ్యారు.

### జోనల్ ఇన్‌ఛార్జీలుగా..

రాయలసీమ జోన్‌కు వై. చంద్రకళరాయల్, ఉత్తరాంధ్రకు మందల సంతోషి శుభలక్ష్మి, గోదావరి జోన్‌కు పిడికిటి శ్రీదేవి, కోస్తా ఆంధ్ర జోన్‌కు పరుచూరు వెంకట శివ లక్ష్మిని నియమిం చారు. పార్టీ బలోపేతం దిశగా ఈ నూతన కార్యవర్గం పనిచేయాలని అధ్యక్షురాలు నిషిధ రాజు ఆకాంక్షించారు.

# జాతీయ భావంతో మైనార్టీలు ముందుకుసాగాలి - మాధవ్



ప్రస్తుతం భాజపా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది, కానీ ఎక్కడా మైనారిటీలపై దమనకాండ జరగలేదని మాధవ్ గుర్తుచేశారు. ముఖ్యంగా గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మైనారిటీలు అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములవుతున్నారని, ఇది పార్టీ యొక్క సమగ్ర అభివృద్ధి విధానాన్ని సూచిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేసే తప్పుడు ప్రచారాలను మైనా రిటీలు తిప్పికొట్టాలని, వాస్తవాలను గుర్తించాలని మాధవ్ పిలుపునిచ్చారు. ఇది మైనారిటీలలో భాజపా పట్ల నమ్మకాన్ని పెంచడానికి సహాయ పడుతుందన్నారు. సయ్యద్ భాషా నేతృత్వంలో మైనారిటీ మోర్చా కార్యకలాపాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే 11 జిల్లాల్లో కమిటీలను ప్రకటించడం ఆయన నిబద్ధతకు, పనితీరుకు నిదర్శనం అని మాధవ్ అన్నారు. మిగిలిన జిల్లాల్లో కూడా త్వరితగతిన కమిటీలను పూర్తిచేసి, ఇతర రాష్ట్రాల మైనారిటీ మోర్చాలకు ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్‌గా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శాసన మండలి వైస్ చైర్మన్ జకియా ఖాన్ పాత్రను కూడా మాధవ్ అభినందించారు. జకియాఖాన్ మైనారిటీల సమస్యలను పార్టీలో ఎత్తిచూపడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సయ్యద్ భాషా మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ పాలనలోనే దేశంలోని అన్నివర్గాలు ప్రశాంతంగా జీవిస్తున్నాయని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ మైనారిటీలు, ఎస్సీలను అక్కునచేర్చుకుంటూ వారికోసం పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఉదాహరణకు, మైనారిటీలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాలలో ప్రత్యేక పథకాలు రూపొందించబడ్డాయి.

దేశ ప్రయోజనాలే లక్ష్యంగా, జాతీయ భావంతో మైనార్టీలు ముందుకు సాగాలని, పార్టీని బలోపేతం చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీ ఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. భాజపాలోని ఇతర విభాగా(మోర్చాలు)ల కంటే మైనారిటీ మోర్చా క్రియాశీలకంగా పనిచేస్తోందని ప్రశంసించారు. రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నూతన పదాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీమాధవ్ మాట్లాడుతూ, భాజపా మైనారిటీ వ్యతిరేకి అన్న భావన తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతదేశం వివిధ మతాలు, సంస్కృతుల సమ్మేళనం అని, ఇక్కడ ప్రతి వ్యక్తికి తన ఆరాధన పద్ధతులు స్వేచ్ఛగా అనుసరించే హక్కు ఉందని ఆయన వివరించారు. ఉదాహరణకు, ఒకరు 'జై శ్రీరామ్' అంటే, మరొకరు 'మాషా అల్లా' అని, ఇంకొకరు 'ప్రైజ్ ది లార్డ్' అని పలుకుతారు. ప్రతి ఒక్కరూ తమ ఇష్ట దైవాన్ని తమ అభీష్టం మేర కు ప్రార్థించుకుంటారు. ఇందులో ఏ వైషమ్యాలకు తావులేదని మాధవ్ స్పష్టం చేశారు. ఇది భారతీయ సమాజంలోని బహుళత్వాన్ని ప్రతిబింబిస్తుంది. భాజపా ఈ సమానత్వాన్ని గౌరవిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. భాజపా జెండాలోని రంగులగురించి మాట్లాడుతూ, కాషాయ రంగు సనాతనధర్మానికి ప్రతీక అయితే, ఆకుపచ్చరంగు సస్యశ్యామలానికి చిహ్నమని మాధవ్ తెలిపారు. భాజపా సిద్ధాంతం అందరిలో దైవత్వాన్ని, సమానత్వాన్ని చూడటమే అని ఆయన పేర్కొన్నారు. ఇది పార్టీ యొక్క మూల సిద్ధాంతాలను ప్రతిబింబిస్తుంది, ఇక్కడ అన్ని వర్గాలు సమానంగా గౌరవించబడతాయి.



# తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తే ఊరుకోం

## 'కమల వికాసం'లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామికి అపచారం జరిగితే భాజపా చూస్తూ ఊరుకోదని, తిరుమల పవిత్రతకు భంగం కలిగించే శక్తులను ఉపేక్షించే ప్రసక్తే లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ స్పష్టంచేశారు. గత ప్రభుత్వం తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఆస్కారమిచ్చేలా జీవోలు తెచ్చినప్పుడు తమ పార్టీ పోరాడిందని గుర్తుచేశారు. తిరుపతిలో జరిగిన 'కమలవికాసం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 'గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక అపచారాలు జరిగాయి. బాధ్యులకు కచ్చితంగా శిక్ష పడుతుంది. ఆలయాల పవిత్రతను కాపాడే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఈ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులతో చర్చలు జరిపాం' అని తెలిపారు. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని, మార్చి 31 నాటికి 'నక్సల్స్ ముక్త భారత్' సాకారమవుతుందని మాధవ్ ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా 'సారథ్యం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, వాజ్‌పేయీ స్ఫూర్తితో రూపొందించిన ఈ కార్యాచరణలో భాగంగా 'మన ఊరు-మన జెండా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాధవ్ పేర్కొన్నారు. ఈ సం దర్భంగా తిరుపతి జిల్లా భాజపా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ ఏడాది నివేదికను విడుదల చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ..కేంద్రం ఇచ్చే నిధులవల్లే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని, గూగుల్, క్వాంటమ్ లాంటి సంస్థలు రావడానికి కారణం భాజపాయేనని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లకోసం గట్టిగా కొట్లాడాలని, అధిక కోటా దక్కించుకోవడానికి సిద్ధంగా ఉండాలని వేదికపై ఉన్న నేతలకు దిశానిర్దేశం చేశారు.





## జాతీయ భావంతో

ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను భాజపా దగ్గరకు రానీయకుండా కుయుక్తులు పన్నిందని, కానీ అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్రమోడీలు ఇది తప్పని నిరూపించారని సయ్యద్‌భాషా అన్నారు. నేడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మైనారిటీల పలు సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించిందని, ఇది పార్టీ యొక్క సమగ్ర విధానాన్ని చూపుతుందని ఆయన వివరించారు. సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాధిక్ భాషా, నవ్షెఫ్ హుసేన్, ఫిరోజ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, కార్యక్రమాల సమన్వయకర్త పాతూరి నాగభూషణం, మీడియా సమన్వయకర్త కిలారు దిలీప్, అంకం విజయ్, ఎన్‌టీఆర్ జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకే - భాజపా గళం

## జనతా వారధి కార్యక్రమంలో ప్రజల సమస్యలు వెలుగులోకి



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా భారతీయ జనతాపార్టీ నిరంతరం శ్రమిస్తోంది. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, నిత్యం ప్రజలమధ్యే ఉంటూ వారి కష్టసుఖాలను పంచు కోవడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అట్టడు గు స్థాయి వరకు చేర్చడం లక్ష్యంగా పార్టీ అధిష్టానం 'జనతా వారధి' నిర్వహిస్తోంది. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా రూపుది ద్దుకున్న ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపించి వారికి న్యాయం చేయడం. జిల్లా, అసెంబ్లీ, మండల స్థాయిలలో ఏర్పాటైన భాజపా ప్రత్యేక కమిటీల ద్వారా ప్రజలు తాము ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలలేమి, ఇతర స్థానిక ఇబ్బందులను నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. ఈ కమిటీలు ఆయా ఫిర్యాదులను స్వీకరించి, స్థానిక అధికార యంత్రాంగానికి నివేదించి వాటిసత్వర పరిష్కారానికి కృషిచేస్తాయి. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో భాజపా కార్యాలయంలో ప్రారంభమైన ఈ అద్భుత కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. బాధితుల నుంచి వచ్చిన అనేక అర్జీలను సం బంధిత అధికా రులకు పంపగా, వాటిలో అత్యధిక శాతం సమస్యలు విజయవంతంగా పరిష్కా రమయ్యాయి. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని స్థానికం గా క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా, ఫిబ్రవరిలో జరిగిన జనతా వారధి సమావేశాల్లో గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపైనే ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. నకిలీ ఇళ్లపట్టాలు, నాసిరకం మద్యంతయారీ-విక్రయాలు, హిందూ విశ్వాసాలపై జరిగిన దాడులు వంటి ప్రధాన అంశాలపై ప్రజలు తమ ఆవేదనను వ్యక్తంచేశారు. ఈ సమస్యలన్నింటినీ క్రోడీకరించి భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నేతృత్వంలోని పార్టీ శ్రేణులు అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేసి, తక్షణమే ఈ అంశాలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఇళ్ల పట్టాల పంపిణీలో వైకాపా ప్రభుత్వ మోసం

గత వైసీపీ ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భాజపా డిమాండ్ చేసింది. 2019-2024 మధ్య జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాల పేరిట భూమిలేని పట్టాలు పంపిణీ చేసింది. కనీసం ఆయా లబ్ధిదారులకు ఎక్కడ తమ భూములున్నాయో కూడా చూపించలేదని విమర్శించింది. గత ప్రభుత్వ నిర్వాకంపై బీజేపీ నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో బాధితులు పాల్గొని పెద్దఎత్తున వినతిపత్రాలు ఇచ్చారు. తాము చేసేది రాజకీయ వినతి కాదంటూ పేదలగుండెల్లో నుంచి వచ్చిన ఆవేదన మాత్రమేనని స్పష్టంచేశారు. ఇది అత్యంత ప్రమాదకరమైన రాజకీయ క్రీడగా అభివర్ణించారు. ఎంతో ఆశతో దాచుకున్న పట్టాలు ఎందుకూ కొరగావని తెలిసి హృదయం ద్రవిస్తోందంటూ పలువురు బాధితులు భాజపా నేతలకు వివరించారు. 2024 ఎన్నికల్లో లబ్ధి కోసమే 30 లక్షలకు పైగా కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం పట్టాలు ఇస్తున్నట్లు ప్రకటించి అంతకం టే ఎక్కువే అందజేశారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రానికి లక్షల సంఖ్యలో కేటాయించడంతో పాటు రూ.వేల కోట్ల నిధులు ఇచ్చినట్లు తెలిపారు. పీఎం మోదీ లక్ష్యాలను నిర్వీర్యంచేస్తూ పేదల ఆశలతో చెలగాటమాడటాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ అవినీతిపై అధికారులు ఉదాసీనంగా ఉండటాన్ని ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సింది నిజమైన గృహాలు తప్పపట్టాలు కాదంటూ నకిలీ పట్టాలు తయారు చేసిన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## లిక్కర్ కుంభకోణం ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ లో 2019-2024 మధ్య అమలైన లిక్కర్ పాలసీలో భారీ ఆర్థిక కుంభకోణం చోటుచేసుకుందని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి ప్రధాన సూత్రధారిని తక్షణమే అరెస్ట్ చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, వార్డుల్లో పర్యటించిన సమయంలో ప్రజల నుంచి లిక్కర్ పాలసీకి సంబంధించిన అనేక ఫిర్యాదులు వచ్చాయి. 2019-2024 మధ్య అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం మద్యం విక్రయాలను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువచ్చి, అనుకూల సంస్థలకు మాత్రమే అనుమతులుఇచ్చి, నాణ్యతలేని మద్యం విక్రయాలకు ప్రోత్సాహం కల్పించిందని పార్టీ నేతలు ఆరోపించారు. ఈ విధానాల కారణంగా వేలాది కుటుంబాలు ఆర్థిక, సామాజికంగా నష్టపోయాయని, యువత భవిష్యత్తు దెబ్బతిన్నదని, లివర్ సంబంధిత మరణాలు పెరిగాయని పేర్కొన్నారు. ఎక్సైజ్ ఆదాయం 2019-20లో రూ. 17,000 కోట్లకు పైగా ఉండగా, 2022-23లో రూ. 23,000 కోట్లకు, 2024-25లో రూ. 28,000 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలలో జరిగిన వ్యత్యాసం ఎక్కడికి వెళ్లిందో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా కొనుగోళ్లు, సరఫరా, విక్రయాలు కేంద్రీకరించి, ఔట్సోర్సింగ్ పేరిట అనుకూల వ్యక్తులను నియమించి అవినీతి చేశారని ఆరోపించారు. నగదు లావాదేవీల ద్వారా బ్లాక్ మనీ మళ్లించారని, డిస్టిలరీలను స్వాధీనం చేసుకుని సొంత బ్రాండ్ల తయారీ, విక్రయాల ద్వారా భారీగా అక్రమ లాభాలు పొందారని అన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దాఖలు చేసిన 305 పేజీల చార్జ్ షీట్ లో రూ. 3,200-3,500 కోట్ల కుంభకోణంలో 'బిగ్ బాస్' పాత్ర కీలకమని ప్రస్తావించినట్లు తెలిపారు. మొత్తం సొమ్ములో 90 శాతం ప్రధాన సూత్రధారికి చేరిందని, ప్రతినెల రూ. 50-60 కోట్ల ముడుపులు అందినట్లు పేర్కొన్నారన్నారు. విజయవాడ ఏసీబీ కోర్టు ఆస్తుల అటాచ్మెంట్‌కు ఆమోదం తెలిపిందని, 48 మందిపై కేసులు నమోదు చేసి 16 మందిని అరెస్ట్ చేశారని, రూ. 62.86 కోట్ల ఆస్తులను సీజ్ చేశారని వివరించారు. అయితే సీజ్ చేసిన ఆస్తుల విలువ తక్కువగా ఉండటంతో నిందితులకు పెద్దగా నష్టం కలగలేదని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 2019-2024 లిక్కర్ పాలసీపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేసి విచారించాలని, అవినీతి ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, అమ్మకాలు, టర్నోవర్, పన్నులు, డిస్టిలరీ ఒప్పందాలపై వైట్ పేపర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజం బయటపడే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.




## హిందూధర్మాన్ని అణచివేసే కుట్ర

వైకాపా ప్రభుత్వ హయాంలో హిందూ ధర్మాన్ని, విశ్వాసాలను అణచివేసేందుకు జరిగిన కుట్రలపై జనతా వారధి కార్యక్రమంలో ఫిర్యాదిదారులు నాయకులకు వినతిపత్రాలు అందచేశారు. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో హిందూ మూలాలను దెబ్బతీసేలా అనేక అపవిత్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లిన సమయంలో, అన్యమతస్థులు విధిగా సమర్పించాల్సిన డిక్లరేషన్‌పై సంతకం చేయకపోవడం భక్తుల్లో తీవ్ర ఆందోళనను రగిల్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం నిబంధనల ప్రకారం శ్రీవారిపై విశ్వాసం ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇవ్వడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. దానికితోడు, అత్యంత పవిత్రమైన తిరుమలలడ్డూ, అన్నప్రసాదాల తయారీలో వాడే నెయ్యిలోకల్తీ జరిగిందన్న వార్తలు హిందూ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఈ కల్తీని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) నివేదిక కూడా నిర్ధారించింది. వైసీపీ పాలకులు కమీషన్ల కక్కుర్తితో చౌకధరకు నాసి రకం నెయ్యిని కొనుగోలుచేసి పవిత్రతను మంటగలిపారు. దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు సూచనతో సీబీఐ సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ఇది మాత్రమే కాకుండా, శాసన మండలిలో శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అవమానించడం, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 300 ఆలయాలపై దాడులు జరగడం హిందూ సమాజంపై జరిగిన అకృత్యాలకు నిదర్శనాలుగా పేర్కొన్నారు. 2020లో అంతర్వేదిలో పవిత్ర రథం దగ్ధంకావడం, నెల్లూరులో రథంధ్వంసం, పిఠాపురంలో విగ్రహాలధ్వంసం, చిత్తూరులో నందివిగ్రహం, రాజమండ్రిలో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహంధ్వంసం, రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహ శిరస్సు ఖండించడం వంటి ఘటనలు తీవ్రకలకలం రేపాయి. అయితే, నాటి ప్రభుత్వం ఈ సున్నితమైన అంశాలపై కేవలం నామమాత్రపు విచారణలతో చేతులు దులుపుకుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, హిందూ సంస్కృతి, ఆలయాలపై జరిగిన దాడులన్నింటిపై వాస్తవాలను వెలికితీసేలా కూటమి ప్రభుత్వం ఒకప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటుచేసి, బాధ్యులైన వారిని శిక్షించాలని భాజపా డిమాండ్ చేస్తోంది.

# వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థికాభివృద్ధికి కీలక మైలురాయి

## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ వెల్లడి




భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థికాభివృద్ధికి, వ్యాపార, పెట్టుబడి వాతావరణానికి కీలక మైలురాయిగా నిలుస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రెండు దేశాల మధ్య వ్యాపార, పెట్టుబడి, సాంకేతిక సహకారం మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీమాధవ్ పలు అంశాలను వెల్లడించారు. ప్రధానంగా ముఖ్య వస్తువులపై ఎక్సైజ్ సుంకం శాతం గతంలో ఉన్న 50శాతం నుంచి 18శాతానికి, కొన్ని కీలక వస్తువులపై సున్నా శాతానికి తగ్గించడం భారత ఆర్థిక వ్యవస్థకు ఊరట కలిగిస్తుందన్నారు. అమెరికా తమ దేశంలోకి వచ్చే భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించిందన్నారు. భారత్ నుండి అమెరికాకు పండ్లు, కూరగాయలు, రొయ్యలు, మసాలాల ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని మాధవ్ అభిప్రాయపడ్డారు. అలాగే రైతులకు ప్రయోజనాలు చేకూరే విధంగా గోధుమలు, బియ్యం, పప్పులు, డైరీ, చికెన్ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించకపోవడం ద్వారా భారతీయ చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం రక్షించిందని పేర్కొన్నారు. అమెరికా నుండి జెనెటికల్లీ మోడిఫైడ్ (జిఎమ్ఓ) మొక్కజొన్న, సోయాబీన్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి భారత్ ఒప్పుకోలేదన్నారు. రాబోయే ఐదేళ్లలో అమెరికా నుండి పెద్ద మొత్తంలో 500 బిలియన్ డాలర్ల చమురు, గ్యాస్ వంటి ఇంధన వనరులను భారత్ కొనుగోలు చేయనుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగ స్వామ్యం మరింత బలపడనుందని కొనియాడారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ ఎగుమతులు పెరగడమే కాకుండా, తయారీ రంగం, ఐటీ, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, రక్షణ రంగం, స్టార్టప్ వ్యవస్థలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని మాధవ్ తెలిపారు. దీని ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కూడా సృష్టించబడతాయన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతుందన్నది ఈ ఒప్పందం మరోసారి నిరూపించిందన్నారు. "మేక్ ఇన్ ఇండియా", "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలకు ఈ వాణిజ్య ఒప్పందం మరింత బలం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడం వల్ల గ్లోబల్ మార్కెట్‌లో భారత్ స్థానం పటిష్టమవుతుందని, అదే సమయంలో దేశీయ పరిశ్రమలు, రైతులు, ఎంఎస్ఎంఈల ప్రయోజనాలు కాపాడేలా సమతుల్య విధానాలతో ఒప్పందం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్–అమెరికా మధ్య పరస్పర విశ్వాసం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం పెరగడం ద్వారా "వికసిత భారత్ – 2047" లక్ష్య సాధన దిశగా దేశం వేగంగా ముందుకు సాగుతుందన్నారు.



# సంత్ రవిదాస్ గొప్ప సామాజిక సంస్కర్త

సంత్ రవిదాస్ గొప్ప సామాజిక సంస్కర్తగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ 649వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ మాధవ్ పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో రవిదాస్ చిత్రపటానికి పూల మాలవేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం సంత్ రవిదాస్ వారసులైన చర్మకా రులకు వద్దకువెళ్లి వారిని ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, సంత్ రవిదాస్ జీ 649వ జయంతి ఉత్సవాలు ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలో 500 పైగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గానికి సంబంధించిన వాళ్ళు ఇప్పటికీ చెప్పులుకుట్టే వృత్తిలో ఉన్నారు. చెప్పులు కుట్టడం అనేది అత్యంత పవిత్రమైన వృత్తిగా భాజపా భావిస్తోందన్నారు. మానవుడు సంచరించడానికైనా, నాగరికతను తెలుసుకోడానికి చెప్పులే శరణ్యం. ఆ విధంగా ప్రపంచం అంతా సంచారం చేయడానికి పాదరక్షలే శరణ్యంగా మనం భావిస్తామన్నారు. ఏ భగవంతుని పూజించినా కూడా మనం పాదుకలని పూజించడం ఆనవాయితీ. అలాంటి గొప్పవృత్తిలో పుట్టిన సంత రవిదాస్ వారణాసి ప్రాంతంలో సమతా సౌరభాలు వెదజల్లి అందరిలో ఉండే ఆత్మ ఒక్కటేనని, భిన్నమైన ఆత్మ దేవుడు కూడా ఒక్కటే అనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని కొనియాడారు.



**వృత్తికళాకారులకు రవిదాస్ చిత్రపట్టాల పంపిణి**

## అంతా దేవుడి సృష్టి

మొత్తం ప్రపంచం అంతా దేవుడి సృష్టి. దేవుడు ఎక్కువ తక్కువ అని ఎవరిని సృష్టించడు. కానీ వాళ్ళ వాళ్ళ వృత్తుల కారణంగా ఆ విధంగా ఒక వ్యవస్థ నిర్మాణమైందని పేర్కొన్నారు. ఈ వ్యవస్థను గౌరవించే దిశగా మనం అడుగులు వేయాలని చెప్పి సుమారు 140 అమృత సాఖీలతో అనేక రకాల అద్భుతమైన గేయాలు రచించారు. వాటి ఆధారంగానే గురుగ్రంథ సాహెబ్ వచ్చింది. గురు నానక్, సంతరవిదాస్ ఇద్దరూ సమకాలికులు. సమతా సమాజ నిర్మాణానికి ఆరోజు పూనుకున్నారు. అలాంటి గొప్పమహానుభావుడు సంత రవిదాస్. ఎక్కడె క్కడైతే చెప్పులు కుట్టే వాళ్ళు ఉన్నారో వారికి సంత రవిదాస్ యొక్క ఫోటోలు వితరణచేసే కార్యక్రమాన్ని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చేస్తున్నామని చెప్పారు.




ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతాల సురేష్ నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో 20 సూత్రాల కార్యక్రమం అధ్యక్షులు శ్రీ లంకా దినకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, జిల్లా కార్యదర్శి సురేష్, మీడియా ప్యానెలిస్టు ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీనదయాళ్ సమర్పణ దివస్




విశాఖపట్నంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు, ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని 'సమర్పణ దివస్'గా ఘనంగా నిర్వహించారు. భాజపా విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు మనం పరశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ హాజరయ్యారు. ముందుగా ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ్ మాట్లాడుతూ, సుఖాల కోసం కాదు... దేశసేవే జీవిత లక్ష్యంగా కష్టాలనే ఆహారంగా చేసుకుని సాగిన మహనీయుడు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జనసంఘ్ నిలవదని భావించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీని దేశవ్యాప్తంగా బలపరిచిన ఘనత ఉపాధ్యాయకే దక్కుతుందని చెప్పారు. ఆయన ప్రతిపాదించిన మూల సిద్ధాంతాల ఆధారంగానే నేడు నరేంద్ర మోదీ నేతృత్వంలో సుపరిపాలన సాగుతోందన్నారు. దేశం స్వయం సమృద్ధి సాధించాలంటే మానవతా దర్శన్ మార్గమే ప్రేరణగా నిలవాలని తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు మనం పరశురామ రాజు మాట్లాడుతూ, జనసంఘ్‌లో చేరిన నాటి నుంచే పార్టీకి దిశానిర్దేశం చేస్తూ, దేశరాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించడంలో ఉపాధ్యాయ కీలకపాత్ర పోషించారని అన్నారు. 1967 లో అఖిల భారత అధ్యక్షుడిగా ఎన్నికై, కాలి కట్ లో జరిగిన జనసంఘ్ మహా సభలో 'భారత దర్శన్'ను ప్రతిపాదించి విశేషకీర్తి పొందారని గుర్తుచేశారు. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగిన మహనీయుడు, 1968 ఫిబ్రవరి 11న ఉత్తరప్రదేశ్ లోని మొఘల్ సరాయి రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా మృతిచెందడం దేశవ్యాప్తంగా కార్యకర్తలను విషాదంలో ముంచిందన్నారు.

కార్యక్రమంలోభాజపా రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, పార్వతీపురం జిల్లా ఇంచార్జి ప్రకాష్‌రెడ్డి, ఏలూరు జిల్లా ఇంచార్జి బొండాడ నరేంద్ర ప్రకాష్, మెడికల్ కన్వీనర్ రూపాకుల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు, దడి పురుషోత్తం రమేష్, సిరసపల్లి నూకరాజు, పొలిమేర శ్రీనివాసరావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలే పునాదులు



భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, భారతీయ జనసంఘ్ నిర్మాత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని విజయవాడ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'సమర్పణ దివస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, దేశానికి మార్గదర్శకమైన సిద్ధాంతాలను అందించిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. 1968 ఫిబ్రవరి 11న ఆయన అనుమానాస్పదంగా మృతి చెందడం దేశానికి తీరని లోటని అన్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ లక్ష్యమని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంత పునాదులు ఉపాధ్యాయ ఆలోచనలపై నిర్మితమయ్యాయని చెప్పారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో కలిసి పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ, దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేశారని జయప్రకాశ్ పేర్కొన్నారు. ఆయన ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతావాదం' సమగ్రమైన, సమైక్య భారతదేశ నిర్మాణానికి దిక్సూచిగా నిలుస్తోందని తెలిపారు. ఈ సిద్ధాంతం యువతలో జాతీయ భావనను పెంపొందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యక్రమ కన్వీనర్ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు బొద్దు నాగలక్ష్మి, కోలపల్లి గణేష్, పైలా సురేష్, డాక్టర్ లక్ష్మి, షర్మిలా ఖాతూన్, రత్నకుమారి, ప్రవీణ్ జైన్ రాంకా తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చా రాష్ట్ర కమిటీ ఏర్పాటు

భాజపా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గాన్ని మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. సునీల్ రెడ్డి ప్రకటించారు. ఉపాధ్యక్షులు: పైడికొండల సింధు (పశ్చిమగోదావరి జిల్లా), తోట సూర్యప్రకాశ్ (అనంతపురం), బోరె నరేంద్ర చక్రవర్తి (శ్రీకాకుళం), గుజ్జా అశోక్‌నాయుడు (నెల్లూరు), గుడిపల్లి పృథ్వీరెడ్డి (తిరుపతి), కటిక జగదీష్ (విశాఖపట్నం), కె. ప్రదీప్ దత్తారెడ్డి (గుంటూరు)

ప్రధాన కార్యదర్శులు: బేతిరెడ్డి ఆదిత్య (తూర్పుగోదావరి), కోట్ల అజయ్ యాదవ్ (అనంతపురం), నాగోతు హరికృష్ణ (తిరుపతి)

కార్యదర్శులు: సంతతి శ్రీనవ్య (విశాఖపట్నం), బొమ్మన విజయ్ (కడప), బాల వినాయక వరప్రసాద్ (పశ్చిమగోదావరి), చిత్రాల నాగిరెడ్డి (ఎన్టీఆర్), నాసిన మణికుమార్ (బాపట్ల), చల్లా కౌశిక్ యాదవ్ (గుంటూరు), బి. ఉదయ్‌కుమార్ (సత్యసాయి), నరేంద్ర వర్మ (అంబేద్కర్ కోనసీమ)

జోనల్ ఇన్‌ఛార్జి: ఎరుకునాయుడు (ఉత్తరాంధ్ర జోన్), కె. ఈశ్వర్ గౌడ్ (గోదావరి జోన్), లేఖల రాజశేఖర్‌రెడ్డి (కోస్తా జోన్), గుడపాటి సుబ్బరాజు (రాయలసీమ జోన్)

అధికార ప్రతినిధులు: సంజన (విశాఖపట్నం), ఎ. రవితేజరెడ్డి (శ్రీసత్యసాయి), తరిగోపుల అశోక్ (అనంతపురం), కొండా ప్రసాద్ (విశాఖపట్నం), గనిశెట్టి అరవింద్‌కుమార్ (అంబేద్కర్ కోనసీమ)

కోశాధికారి: ఎ. కిషన్ (తిరుపతి), సహ కోశాధికారి: మురగ నరేశ్ (నెల్లూరు). కార్యాలయ కార్యదర్శి: చినమరాజు నర్సిరాజు (ఎన్టీఆర్)

లీగల్ సెల్ కన్వీనర్: ముసునూరు వినోద్‌కుమార్ (ఎన్టీఆర్), కో– కన్వీనర్: వీరవల్లి వెంకట రవికుమార్ (నెల్లూరు)

కళాశాల ఔట్‌రీచ్ సెల్ కన్వీనర్: ఎ. ప్రతాప్ (శ్రీసత్యసాయి)

స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కన్వీనర్: జీవన్ (తిరుపతి), కో– కన్వీనర్: ఎం. సాయినాథ్‌రెడ్డి (అనంతపురం). ఐటీ సెల్ కన్వీనర్: డి.కె. నవీన్ చౌదరి (చిత్తూరు)

సోషల్ మీడియా కన్వీనర్: వి. వంశీధర్ (పల్నాడు), కో– కన్వీనర్: బి. శ్రీనివాసరావు (గుంటూరు)

విధాన పరిశోధన శిక్షణ కన్వీనర్: కౌసముద్రం తేజస్విని (అనంతపురం).

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కూటమి పార్టీల నిరసన




భారతదేశ ప్రతిష్టను మంటగలిపేలా ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ వ్యవహరించిన తీరు దారుణమని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ ధ్వజమెత్తారు. విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కూటమి పక్షాలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 2.5 లక్షల మంది పరిశీలకులు, 600కి పైగా స్టార్టప్ లు, 13 దేశాల ప్రతినిధులు, 3,250 మంది నిపుణులు పాల్గొన్న గ్లోబల్ ఈవెంట్‌ను రాజకీయ ప్రదర్శనలకు వేదిక చేయడం ద్వారా దేశ పరువు తీసేలా కాంగ్రెస్ వ్యవహరించిందన్నారు. ఏఐ రంగంలో భారతదేశాన్ని సూపర్ పవర్‌గా నిలబెట్టే సమ్మిట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భంగపరిచారని ఇది హేయమైన చర్యగా మాధవ్ అభివర్ణించారు. గూగుల్ సెంటర్‌తో విశాఖపట్నం ప్రపంచంలో గ్లోబల్ హబ్‌గా మారబోతుందని సుందర్ పిచాయ్ సమ్మిట్‌లో ప్రస్తావించారని, అది మనకు గర్వకారణమన్నారు. కాంగ్రెస్‌కు అభివృద్ధి పట్టదని, విచ్ఛిన్న, వేర్పాటువాద, మత రాజకీయాలే చేస్తుందని నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. ఒకవైపు అభివృద్ధి కోసం భాజపా నాయకత్వం తీవ్రకృషి చేస్తుంటే పజలకు నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ చర్యలను తిప్పికొడతామని విష్ణు కుమార్ రాజు అన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ వంటి దుష్టశక్తులను ఎదుర్కొనేందుకు సమిష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాల్లోని దిగ్గజ సంస్థల పెద్దలు పాల్గొన్న ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహరించినతీరు సిగ్గు చేటన్నారు. నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, కానీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా చొక్కాలు విప్పి అర్ధ నగ్న ప్రదర్శన చేయడం దారుణమన్నారు. ప్రధాని మోదీని దెబ్బతీశామని అనుకుంటే పొరపాటని, ఇది భారతీయుల ఏఐపై ప్రపంచ వ్యాప్తంగా చర్చసాగుతోందని, దీనికి మన దేశమే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. విశాఖ ఏఐకి కేరాఫ్ అడ్రస్‌గా మారబోతుందన్నారు. మోదీ నాయకత్వంలో దేశానికి వచ్చే పెట్టుబడులను అడ్డుకోవడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. దేశంలో తల్లి కాంగ్రెస్, రాష్ట్రంలో పిల్ల కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకమని, దీన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు పట్టాభి, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జనసేన నాయకులు శివ ప్రసాద్, బీజేపీ నాయకులు దామోదర్ యాదవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి మాధవ్, పల్లా శ్రీనివాసరావు, పూలమాలలువేసి, నివాళులు అర్పించారు.

# స్వచ్ఛ భారత్‌కు అసలైన స్ఫూర్తి సంత్ గాడ్గే మహరాజ్





పరిశుభ్రతను ఆరాధనగా మలిచిన మహనీయుడు సంత్ గాడ్గే బాబా అని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఈ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంత్ గాడ్గే మహరాజ్ అసలు పేరు దేబూజీ ఝింగరాజీ జానోర్కర్ అని, 1876 ఫిబ్రవరి 23న మహారాష్ట్రలోని అమరావతి జిల్లా షేన్‌గావ్‌లో జన్మించారని వివరించారు. 29వ ఏట కుటుంబాన్ని విడిచి సమాజ సేవ కోసం సంచార భిక్షువుగా మారి జీవితాంతం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని చెప్పారు. గ్రామాలకు వెళ్లిన ప్రతిసారీ ముందుగా చీపురు పట్టి వీధులను శుభ్రం చేయడం ఆయన అలవాటు అని, "దేవుడిని ఆలయంలో కాకుండా పరిశుభ్రతలో చూడాలి" అనే సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత నిర్మూలన కోసం ప్రారంభించిన 'చీపురు దండు' ఉద్యమం నేటి స్వచ్ఛ భారత్ మిషన్‌కు పునాది వంటిదని అన్నారు. భిక్షాటన ద్వారా సేకరించిన నిధులతో సుమారు 150 పాఠశాలలు, ధర్మశాలలు, ఆసుపత్రులు, గోశాలలు నిర్మించారని వివరించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, "నేను మానవుడిని" అనే ఆయన మాటలు సమానత్వానికి చిహ్నమని అన్నారు. పండరీపురంలో దళిత భక్తుల కోసం 'చోఖమేళా' ధర్మశాలను నిర్మించి సామాజిక సమానత్వాన్ని చాటారని తెలిపారు. మద్యపానం, మూఢనమ్మకాలు, జంతు బలులపై ఆయన అలుపెరగని ఉద్యమం సాగించారని పేర్కొన్నారు. సంత్ గాడ్గే బాబా సేవలను చూసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి జాతీయ నాయకులు ప్రశంసించారని తెలిపారు.

అంబేద్కర్ ఆయనను తన గురువుగా భావించారని పేర్కొన్నారు. ఆయన గౌరవార్థం అమరావతి విశ్వవిద్యాలయానికి సంత్ గాడ్గే బాబా పేరును నామకరణం చేయడం, 1999 లో భారత ప్రభుత్వం తపాలా స్టాంపు విడుదల చేయడం వంటి గౌరవాలను ప్రస్తావించారు. మహారాష్ట్రలో 'సంత్ గాడ్గే బాబా గ్రామ స్వచ్ఛతా అభియాన్' ద్వారా గ్రామీణ పరిశుభ్రతకు ప్రాధా న్యం ఇస్తున్నారని తెలిపారు. 1956 డిసెంబర్ 20న ఆయన పరమపదించినా, ఆయన అందిం చిన సందేశాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని మాధవ్ అన్నారు.

ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక క్వారీ సెంటర్ భాజపా కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు జిల్లా రజకుల కుల సంఘీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాడ్గే బాబా చిత్రపటానికి పి.వి.ఎన్.మాధవ్, రజకకుల నాయకులు, భాజపా జిల్లా నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజమండ్రి నగర రజక సంఘ అధ్యక్షుడు బొమ్మిదేవర శ్రీనివాస్, మణి టైలర్, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ, లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కార్యక్రమ జోన్ ఇంచార్జి కాలెపు సత్యసాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ద్వారానే సంస్థాగతంగా బలోపేతం

## విజయవాడలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్



శిక్షణ ద్వారా సంస్థాగత బలోపేతం సాధ్యమవుతుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. విజయవాడ భవానిపురంలోని ఎన్ కన్వెన్షన్‌లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ఫిబ్రవరి 13న ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ప్రారంభ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కీలక దిశానిర్దేశం చేశారు. భారతీయ జనతా పార్టీ కేవలం ఎన్నికల కోసం మాత్రమే పనిచేసే పార్టీ కాదని, ఇది స్పష్టమైన విలువలు, సిద్ధాంతం కలిగిన ఒక గొప్ప వ్యవస్థ అని ఆయన ఉద్ఘాటించారు. పార్టీ మూల సిద్ధాంతమైన 'ఏకాత్మ మానవతావాదాన్ని' ప్రతి కార్యకర్త తన జీవనశైలిగా మార్చుకోవాలని, అప్పుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుందని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్తకు లోతుగా అవగాహన కల్పించడం ద్వారానే క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. ప్రశిక్షణ ద్వారానే క్రమశిక్షణ కలిగిన నాయకత్వం తయారవుతుందని, మండల స్థాయి నుంచి పార్టీని అజేయమైన శక్తిగా మార్చడమే ఈ మహాభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. మార్చి నెల చివరి వారంలోగా జిల్లా, మండల, పోలింగ్ కేంద్ర స్థాయిలో శిక్షణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.



అనంతరం భాజపా జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీశివ ప్రకాష్ జీ మాట్లాడుతూ పార్టీ బలోపేతంలో కార్యకర్తల శిక్షణ ప్రాధాన్యతను వివరించారు. బీజేపీ నేడు 14 కోట్ల సభ్యులు, 11 లక్షల బూత్ కమిటీలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని గుర్తు చేస్తూనే, కేవలం సభ్యుల సంఖ్య మాత్రమే సరిపోదని పేర్కొన్నారు.

ఒక వస్త్రం నాణ్యతగా ఉండాలంటే నిలువు, అడ్డ దారాలు ఎలా పటిష్టంగా ఉండాలో, పార్టీ

లో కార్యకర్తల క్రమశిక్షణ, పని సామర్థ్యం సిద్ధాంతాలపై అవగాహన కూడా అంతే ముఖ్య మని ఆయన పేర్కొన్నారు. సంఖ్యతో పాటు సంస్కారం, నాణ్యత కలిగిన కార్యకర్తలే పార్టీకి అసలైన సంపద అని ఆయన ఉద్ఘాటించారు.

### సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి

దక్షిణాది రాష్ట్రాల ప్రశిక్షణ మహాభి యాన్ ఇంచార్జి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్యంగా డీ నోటిఫైడ్ ట్రైబ్స్, విశ్వకర్మలు, నాదస్వరం కళాకారుల సమస్యలపై బీజేపీ చేసిన రాజీలేని పోరాటాలు పార్టీకి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చాయని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ నిర్వహణపై సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమగ్ర వివరణ ఇచ్చారు. ఆధు నిక కాలంలో ప్రజలకు మరింత చేరువయ్యేం దుకు సాంకేతికతను ఎలా సమర్థవం తంగా వినియోగించుకోవాలనే అంశంపై ఐటీ సెల్ రాష్ట్ర ఇంచార్జి శివ మకుటం పార్టీ శ్రేణుల కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. అనంతరం జోన్ వారీగా సమా వేశాలు నిర్వహించి మండల స్థాయిలో శిక్షణ అమలు విధానంపై సమీక్షించారు.




శిక్షణా శిబిరంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీని వాస్, డాక్టర్ పార్థసారథి, ఎన్ ఈశ్వరరావుతో పాటు భాజపా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్య దర్శి శ్రీ మధుకర్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు ఎస్. సునీల్ కుమార్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషితారాజ్, ఎస్టీమోర్చా అధ్యక్షు లు పాంగి రాజారావు, కిసాన్ మోర్చా అధ్య క్షులు చిగురుపాటి కుమార స్వామి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా, రాష్ట్ర ప్రధా న అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర మీడియా ఇన్చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఏ. కేశవకాంత్ తదితరులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తామని, ప్రజల పక్షాన నిలిచి ప్రధాని మోదీ గారి విక సిత్ భారత్ కల సాకారానికి కృషి చేస్తామని ప్రతిన బూనారు.

♣♣♣



# పూర్తయిన జోన్‌ల వారీ ప్రశిక్షణ సమావేశాలు



భారతీయ జనతా పార్టీ (భాజపా) తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి, కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేయడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ప్రశిక్షణ' (శిక్షణా తరగతులు) కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లడంలో కార్యకర్తలే కీలకమైన వారధులని భాజపా నాయకత్వం బలంగా నమ్ముతుంది. అందువల్ల "దేశం ముందు, పార్టీ ఆ తర్వాత, వ్యక్తిగతం చివరగా" (నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్) అనే మూల సూత్రాన్ని ప్రతి కార్యకర్త ఆలోచనా విధానంలో నింపేందుకు ఈ శిక్షణా శిబిరాలు విశేషంగా ఉపయోగపడతాయి. శిక్షణా కార్యక్రమాలు 8 జోన్‌ల పరిధిలో జరుగుతాయి. ఈ జోన్‌ల కమిటీల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాల అమలుపై ఫిబ్రవరి, మార్చి నెలల్లో సమావేశాలు జరిగాయి. ఉత్తరాంధ్ర జోన్ అనకాపల్లిలో మార్చి 1న ,విజయనగరంలో మార్చి 2, గోదావరి జోన్ పరిధిలోని భీమవరంలో ఫిబ్రవరి 26, రాజమండ్రిలో ఫిబ్రవరి 28, కోస్తా జోన్ పరిధిలో గుంటూరులో ఫిబ్రవరి 26, ఒంగోలులో మార్చి 3న, రాయలసీమ జోన్ పరిధిలోని తిరుపతిలో ఫిబ్రవరి 25న, అనంతపురంలో ఫిబ్రవరి 27న కార్యక్రమాలు జరిగాయి.

ఈ ప్రశిక్షణా తరగతులలో ప్రధానంగా పార్టీ పుట్టుక, భారతీయ జనసంఘ్ నుంచి నేటి అత్యున్నత స్థాయి భాజపా వరకు సాగిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతా వాదం' (ఇంటిగ్రల్ హ్యూమనిజం), అంత్యోదయ లక్ష్యాలు, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం వంటి చారిత్రక, సైద్ధాంతిక అంశాలను కార్యకర్తలకు కూలంకషంగా వివరిస్తారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సాధారణ బూత్ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకుల వరకు ప్రతిఒక్కరూ ఏదో ఒక దశలో ఈ శిక్షణ పొందడం సంస్థాగతంగా తప్పనిసరి. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో విడతల వారీగా సాగే ఈఅధ్యయన తరగతులు, కార్యకర్తలలో జాతీయవాద భావాలను పెంపొందించడంతో పాటు, దేశ సమగ్రత, సాంస్కృతిక జాతీయవాదంపట్ల వారికి ఒక స్పష్టమైన, దృఢమైన అవగాహనను కల్పిస్తాయి. తద్వారా పార్టీపట్ల విశ్వాసం, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల సైన్యం తయారవుతుంది. కేవలం సైద్ధాంతిక, చారిత్రక అంశాలకే పరిమితం కాకుండా, మారుతున్న ఆధునిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ కేడర్‌ను సర్వసన్నద్ధం చేయడం ఈ ప్రశిక్షణ కార్యక్రమాల మరో ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎలా వివరించాలి, అర్హులైన లబ్ధిదారులకు ఆ ఫలాలను ఎలాచేర్చాలి అనే వాస్తవిక విషయాలపై ఇందులో నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తారు. అలాగే ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షాలు చేసే విమర్శలను రాజకీయంగా, సమాచార పరంగా ఎలా దీటుగా ఎదుర్కోవాలి, పన్నా ప్రముఖ్, బూత్ కమిటీల స్థాయిలో పార్టీని అభేద్యంగా ఎలా బలోపేతం చేయాలి, ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన క్షేత్రస్థాయి వ్యూహాలు వంటి కీలకమైన ప్రాక్టికల్ అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారు. ఆధునిక డిజిటల్ యుగంలో అత్యంత ప్రభావవంతమైన సోషల్ మీడియా వేదికలను పార్టీ కోసం ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి, ప్రత్యర్థుల ప్రచారాలను సా క్ష్యాధారాలతో ఎలా తిప్పికొట్టాలి అనే నైపుణ్యాలను కూడా కార్యకర్తలకు నేర్పుతారు. ఒక సామాన్య కార్యకర్తను ఒక పరిపూర్ణమైన, బాధ్యతాయుతమైన నాయకుడిగా, సమాజ సేవకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ ప్రశిక్షణా శిబిరాలు నిరంతరం పనిచేస్తాయి. తద్వారా సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేసేలా కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయడంలో భాజపా సంస్థాగత నిర్మాణంలో ఈ ప్రశిక్షణ తరగతులు అత్యంత కీలకమైన వెన్నెముకలా నిలుస్తాయి.



# సేవా దృక్పథంతో కొనసాగాలన్నదే భాజపా లక్ష్యం



రాజకీయాలు కేవలం అధికారమే పరమావధిగా కాకుండా.. సిద్ధాంత పరంగా, సేవా దృక్పథంతో కొనసాగాలన్నదే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ స్పష్టం చేశారు. 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణా అభియాన్' పేరిట మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తాని చెప్పారు. మండల స్థాయిలో 7 అంశాలపై 24 గంటల పాటు, జిల్లా స్థాయిలో 11 అంశాలపై రెండురోజుల పాటు, రాష్ట్ర స్థాయిలో 17 అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీల స్ఫూర్తితో.. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ శిక్షణా తరగతులు రూపుదిద్దు కున్నాయన్నారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని సర్వవ్యాపితం చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమన్నారు.

## ప్రజలకు చేరువగా పార్టీ.. నాలుగు ప్రత్యేక కార్యక్రమాలు

సమాజంలోని అన్ని వర్గాల కోసం పార్టీలోని 7 మోర్చాలు, 26 సెల్స్ చురుగ్గా పని చేస్తూ రాష్ట్ర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అధ్యయనం చేస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో నాలుగు ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిని భాగస్వాములను చేయడానికి 'చేరువ' కార్యక్రమం, ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయాలు, అలాగే పార్టీ ఆఫీసుల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 'జనతా వారిధి'. విద్యా సంస్థల్లో ప్రధాని మోడీ 'మన్ కీ బాత్' (మన సులో మాట) కార్యక్రమాన్ని ప్రదర్శించడం, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేయడం విధిగా కార్యకర్తలు నిర్వహించాలన్నారు.

## దేవాలయాల పరిరక్షణ.. 'టెంపుల్ టూరిజం'తో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి

గతంలో రాష్ట్రంలో దేవాలయాల వ్యవస్థను నిర్వీర్యం చేసేలా పెద్ద కుట్ర జరిగిందని మాధవ్ ఆరోపించారు. సుమారు 200 దేవాలయాలపై దాడులు, భూముల ఆక్రమణలు, అన్యమతస్తుల చొరబాట్లు, తిరుమల లడ్డూ, పరకామణి తదితర విషయాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల తరహాలో ఏపీలోనూ దేవాలయాల వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 'టెంపుల్ టూరిజం'ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ఖజానా కేవలం టెంపుల్ టూరిజం ద్వారానే నిండుతోందని గుర్తు చేశారు. దేవాలయాల అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి ఆధ్యాత్మిక శోభతో పాటు, ఆర్థికంగా కూడా లబ్ధి చేకూరుతుందని, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



♣♣♣

# మన్ కీ బాత్ వీక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రస్తావించే అంశాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ చెప్పారు. గ్రామీణ స్థాయిలోని మాణిక్యాల ప్రతిభను ప్రపంచానికి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిని బీజేపీ కార్యక్రమంగా చూడకుండా బాధ్యతగా ప్రజలు భావించి తెలుసుకోవాలన్నారు. మన్ కీ బాత్ వీక్షణను గ్రామీణ స్థాయిలో ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు బీజేపీ తరపున బాధ్యులను నియమించారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ సహాదక్షిణాది రాష్ట్రాల్లోని ప్రముఖ చారిత్రక నేపధ్యమున్న ప్రాంతాలు, కళలు, సంస్కృతి, వ్యక్తుల గురించి ప్రధాని ప్రస్తావించడాన్ని మాధవ్ ఉదహరించారు. క్షేత్ర స్థాయిలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ ప్రతి ఇంట్లోని వారు వీక్షించేలా బాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. మన్ కీ బాత్‌పై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇన్‌ఛార్జుల నియామకం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవిఎన్ మాధవ్ రాష్ట్ర నిర్మాణ కమిటీ సభ్యులను, పార్టీ అనుబంధ విభాగాలకు (మోర్చాలకు) ఇంచార్జీలను నియమించారు.

రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులుగా శ్రీ రమేష్ విట్టా (కర్నూలు జిల్లా), శ్రీ చిన్న సత్యనారాయణ గట్టి (కాకినాడ జిల్లా), శ్రీరామకృష్ణారెడ్డి అంబటి (అనంతపురం జిల్లా), శ్రీ శ్రీరామ్ బబ్బూరి (ఎన్టీఆర్ విజయవాడ జిల్లా), శ్రీ సురేష్ బోచా (విశాఖపట్నం జిల్లా) నియమించారు.

రాష్ట్ర మోర్చాల ఇంచార్జీలుగా యువమోర్చా: డాక్టర్ కె. అశోక్ రాజు, మహిళా మోర్చాకు శ్రీ పుట్టేటి సురేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చాకు శ్రీ కాపు రామచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చాకు శ్రీమతి బొల్లిన నిర్మలా కిషోర్, ఎస్టీ మోర్చాకు శ్రీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి, కిసాన్ మోర్చాకు శ్రీ కోలా ఆనంద్, మైనారిటీ మోర్చాకు శ్రీ పైడి వేణుగోపాలంలను నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను, వివిధ సామాజిక వర్గాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని శ్రీమాధవ్ వారికి సూచించారు

# పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరికి పలువురి అభినందన



కీలక ప్రగతి సూచిక (కెపిఐ)లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విజయవాడ పశ్చిమ నియోజక వర్గం ప్రథమ స్థానం సాధించటంతో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిని కానూరులోని ఆయన నివాసంలో పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు సుజనా చౌదరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీసుజనా చౌదరి మాట్లాడుతూ, నియోజకవర్గంలో చందా, దందా లేకుండా దాదాపు నియంత్రించామని పేర్కొన్నారు. అభివృద్ధికి చేసింది 30 శాతం మాత్రమేనని, ఇంకా 70 శాతం చేయాల్సి ఉందని.. ఆ దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే పశ్చిమలో జీవన ప్రమాణాలు పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నామని, అందుకు సుజనా టీమ్ కూడా పూర్తిస్థాయిలో పనిచేస్తున్నదన్నారు. ఎమ్మెల్యేను సత్కరించిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో పాటు మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, కామినేని శ్రీనివాస్, పార్థసారథి, రామకృష్ణారెడ్డి, ఈశ్వర రావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పోతుల సునీత, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు.

## ప్రజాప్రతినిధులకు స్వదేశీ వస్తువుల కిట్‌లు పంపిణీ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ప్రాంగణాల్లో స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ మార్చి 6న భాజపా రాష్ట్ర అధ్య క్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువుల కిట్‌లను పంపిణీ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రజల్లో స్వదేశీ వినియోగంపై చైతన్యం పెంచాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 12 రకాల స్వదేశీ వస్తువులతో కూడిన కిట్లను ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కిట్‌ను స్వీకరించి, స్వదేశీ వస్తువుల వినియోగంపై భాజపా చేపట్టిన చొరవను ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌లను భాజపా బృందం కలిసి కిట్లను అందజేసింది. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తదితరులకు కూడా ఈ కిట్లను బహూకరించారు. వీరంతా స్వదేశీ విధానం ఆవశ్యకతను గుర్తించి మద్దతు పలికారు. బీజేపీ శాసనసభ పక్ష నేతలు సోమువీర్రాజు, విష్ణుకుమారరాజులతో సమావేశమై 'వికసిత భారత్' లక్ష్యాలపై మాధవ్ బృందం చర్చించింది. అసెంబ్లీలో 'వికసిత భారత్' తీర్మానం ప్రవేశపెట్టిన సమయంలో భాజపా నాయకులు గ్యాలరీ నుంచి సభను వీక్షించారు. పంపిణీ కార్యక్రమంలో నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, పాటూరి నాగభూషణం, పనతల సురేష్, సయ్యద్ భాషా, వల్లేపల్లి రామకృష్ణ, అడ్డూరి శ్రీరామ్, కొలపల్లి గణేష్, శ్రీ కుమార్, గోటిక శివకృష్ణ రెడ్డి, దశం దుర్గ శివ సాయి, రెడ్డిపల్లి చాణక్య, వంగల రామకృష్ణ, వై సందీప్, పమిడి మర్రి శిరీష, బొమ్మదేవర రత్నకుమారి, చోరగుడి శివ లలిత తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాదిలో భాజపా ప్రభంజనం ఖాయం - లక్ష్మణ్ ఆశాభావం




దేశంలో జమిలి ఎన్నికలు జరగడం తథ్యమని, రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అనూహ్య విజయాలు సాధిస్తుందని భాజపా పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ శ్రీ కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా భారత్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో "ఢిల్లీ నుంచి రూపాయి పంపిస్తే పేదలకు 15 పైసలే చేరుతోంది" అని నాటి ప్రధాని రాజీవ్ గాంధీ స్వయంగా అంగీకరించారని, కానీ నేడు, ప్రధాని మోదీ డిజిటల్ విప్లవంతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టారు. ఏకంగా రూ. 25 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లోకి ఒక్క రూపాయి కోత లేకుండా పారదర్శకంగా జమ చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం, కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. రాష్ట్రానికి డివల్యూషన్ నిధులుగా రూ. 96,645 కోట్లు. మౌలిక సదుపాయాలకు రూ. 25,660 కోట్లు. పోలవరం ప్రాజెక్టుకు అదనంగా రూ. 3,320 కోట్లు. అమరావతి అభివృద్ధికి రూ. 1,561 కోట్లు కేటాయించారన్నారు. గతంలో ఉమ్మడి ఏపీకి రైల్వే బడ్జెట్‌లో కేవలం రూ. 880 కోట్లు ఇస్తే, నేడు విభజిత ఏపీకే రూ. 10,134 కోట్లు కేటాయించామన్నారు. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ల ద్వారా రాయలసీమలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అనుసంధానం అవుతాయని తెలిపారు. దీనివల్ల రాయలసీమ వ్యవసాయ (మిల్లెట్స్, వేరుశనగ), డిఫెన్స్ హబ్‌గా మారి అంతర్జాతీయ మార్కెట్‌కు చేరువవుతుందన్నారు. 2019-2024 మధ్య కాలంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని విమర్శించారు. ఆయన హయాంలో 200కు పైగా ఆలయాలపై దాడులు, రథాల దగ్ధం, భారీగా మత మార్పిడులు జరిగాయని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల లడ్డూ కల్తీ విషయంలో తప్పును ఒప్పుకోకుండా రాజకీయ వితండవాదం చేయడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసిందని, సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఢిల్లీకి కప్పం కట్టే పనిలో ఉన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ కుటుంబ పాలన, కాంగ్రెస్ అవినీతిపై విసిగిపోయిన తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో భాజపాకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి 'వికసిత భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. సమావేశంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ, నేతలు లాక వెంగళరావు యాదవ్, బి.ఎస్.కె. పట్నాయక్, విజయ్ కుమార్, తులిమిల్లి రామకృష్ణ, కందుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.











**భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ నేతృత్వంలోని పార్టీ ప్రతినిధులు  ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలకు**
**12 రకాల స్వదేశీ వస్తువులతో కూడిన కిట్ల  పంపిణీ**

# సమ్మిళిత భారత్‌కు సమానత్వమే పునాది



**డాక్టర్ వీరేంద్రకుమార్,**
**కేంద్ర సామాజిక న్యాయం,**
**సాధికారత మంత్రి**



సామాజిక ప్రజాస్వామ్య పునాది లేకపోతే రాజకీయ ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం నిలబడలేదు" అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పష్టంచేశారు. "భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సార్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించేందుకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, స్వేచ్ఛను, సమానత్వాన్ని కల్పించేందుకు, వ్యక్తిగౌరవాన్ని, దేశ ఐక్యతను, సమగ్రతను నిర్ధారించే సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు సంకల్పించుకున్నాం..."... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన ఈ దార్శనికత మన దేశానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుంది. మన రాజ్యాంగ పీఠిక ఆదర్శాల ప్రకటన మాత్రమే కాదు. ప్రతి పౌరునికీ న్యాయం, సమానత్వం, గౌరవాన్ని అందించే సజీవ ప్రమాణం. ఈ రాజ్యాంగ దార్శనికతను వాస్తవరూపంలోకి, కొలవదగిన ప్రగతిగా మార్చడానికి గతపదేళ్లుగా సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అంకితభావంతో కృషి చేస్తోంది. ఈ నిబద్ధతతోనే గతపదేళ్లలో దేశంలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ గణనీయమైన పురోగతిని సాధించిందని నేను గర్వంగా చెబుతున్నాను. ప్రతి పౌరుడూ గౌరవం, సమాన అవకాశాలు, భద్రతతో జీవించే సమ్మిళిత భారతదేశాన్ని నిర్మించడమే మా లక్ష్యం.

## పారిశుధ్య వ్యవస్థలో యాంత్రీకరణ

మేం అమలు చేస్తున్న అత్యంత ప్రభావవంతమైన కార్యక్రమాల్లో 'పారిశుధ్య వ్యవస్థలో యాంత్రీకరణకు జాతీయ కార్యాచరణ (నమస్తే)' కూడా ఉంది. ప్రమాదకరమైన పారిశుధ్య పనులను నివారించడానికి, యంత్రాలతో శుభ్రం చేసేలా ప్రోత్సహించడానికి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. దాదాపు 89,000కు పైగా పారి శుధ్య కార్మికులను ధృవీకరించాం. 85,000కు పైగా పీపీఈకిట్లను పంపిణీచేశాం. 74,000కు పైగా ఆయుష్మాన్ కార్డులను జారీ చేశాం. వ్యర్థాల సేకరణలో నిమగ్నమైన సుమారు మూడు లక్షల మంది వివరాల నమోదు పూర్తయింది. పారిశుధ్య కార్మికులకు భద్రత, గౌరవం, మర్యాదను అందించ డంలో మా దృఢ సంకల్పాన్ని 'నమస్తే' ప్రతిబింబిస్తుంది.

## మానవీయ మార్పు

ఈ రోజు మనం చూస్తున్న మార్పు సాంకేతికపరమైనది మాత్రమే కాకుండా మానవీయమైనది కూడా. ప్రమాదకరమైన పద్ధతులను యాంత్రీకరణ పరిష్కారాలతో భర్తీచేయడం ద్వారా కార్మికుల గౌరవాన్ని పునరుద్ధరిస్తున్నాం. అలాగే భద్రత, గౌరవం, గుర్తింపు పొందేందుకు ప్రతి కార్మికుడూ అర్హుడని పునరుద్ఘాటిస్తున్నాం. "గౌరవం అనేది ప్రత్యేక అధికారం కాదు. అది జన్మహక్కు" అని అంబేద్కర్ అన్నారు. ఈ ఆదర్శాన్ని సాకారం చేసే దిశగా వేసిన నిర్ణయాత్మక అడుగే 'నమస్తే' కార్యక్రమం. సాధికారత సాధించడానికి అత్యంత శక్తివంతమైన సాధనం విద్య. "మానవాళి అస్తిత్వానికి మేధో వికాసమే అంతిమ లక్ష్యం కావాలి" అని అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు. ఈ స్ఫూర్తితోనే నిరంతరం కృషి చేస్తున్నాం. ఓబీసీ విద్యార్థులకు 'శ్రేయస్' పథకం ద్వారా రూ.640 కోట్లకు పైగా జాతీయ ఫెలోషిప్‌లను అందించాం. దీని ద్వారా 14,000 మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 29,000 మందికిపైగా విద్యార్థులకు అంబేద్కర్ వడ్డీ రాయితీ పథకం తోడ్పాటునందించింది. షెడ్యూలు కులాల కోసం ప్రారంభించిన 'పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతన పథకం' ద్వారా 5.65 కోట్ల మందికి పైగా విద్యార్థులకు రూ.40,000 కోట్లకు పైగా, 2.72 కోట్ల మందికి పైగా విద్యార్థులకు 'ప్రీ-మెట్రిక్ ఉపకార వేతన పథకం' ద్వారా సహాయం అందింది. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు 'పీఎం-యశస్వి' ద్వారా ఉపకార వేతనాలు, వసతిగృహ సౌకర్యాలకు అందించే సహకారాన్ని బలోపేతం చేశాం. శ్రేష్ఠ పథకం ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించాం. దీని ద్వారా దాదాపు 3.48 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు రూ.648 కోట్లకు పైగా కేంద్ర ఆర్థిక సాయం లభించింది. 'పీఎం-అజయ్' పరిధిలో 15,000కు పైగా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేశాం. సాధికారత సాధనలో మరో ప్రధానాంశం నైపుణ్యా

భివృద్ధి. 'పీఎం–దక్ష్' ద్వారా ఎస్సీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, డీఎన్టీ, పారిశుధ్య కార్మిక సమాజాలకు చెందిన 1.87 లక్షల మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. ఈ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడానికి వీలుగా 'పీఎం కీపీవై'లో విలీనం చేశాం. వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబ స్థిరత్వానికి, సామాజిక సామరస్యానికి ముప్పుగా పరిణమించిన మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించడం జాతీయ ప్రాధాన్యంగా మారింది. మాదక ద్రవ్యాల వినియోగాన్ని తగ్గించేందుకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక, నషాముక్త భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ) ద్వారా ఏకోన్ముఖ సమాజమనే విధానాన్ని మేం స్వీకరించాం. అవగాహన, నివారణ, చికిత్స, పునరావాస ప్రక్రియలను మిళితం చేస్తున్నాం.

### యువతే రూపశిల్పులు

'ఎన్ఎంబీఏ'.. ప్రపంచంలోని అతి పెద్ద సామాజిక ఉద్యమాల్లో ఒకటిగా రూపాంతరం చెందింది. దీనిలో యువత, విద్యాసంస్థలు, నాయకులు, పౌర సంస్థల భాగస్వామ్యం ఉంది. అవగాహనా శిబిరాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, క్యాంపస్‌లు, క్షేత్రస్థాయిల్లో నిర్వహించిన చైతన్య కార్యక్రమాలు ప్రజల దృక్పథంలో మార్పు తీసుకొచ్చేందుకు దోహదపడ్డాయి. దేశ నిర్మాణం దిశగా మన యువశక్తిని మళ్లించాల్సిన అవసరం ఉందని మేం బలంగా విశ్వసిస్తున్నాం. "భారతదేశ భవిష్యత్తుకు యువతే రూపశిల్పులు" అని తరచూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంటుంటారు. సరైన అవగాహన, సహకారంతో వారిని శక్తిమంతంచేసి, మన దేశ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నాం. గోప్యతతో కూడిన కౌన్సెలింగ్, నిపుణుల సాయం అవసరమైన వ్యక్తులకు, కుటుంబాలకు జాతీయ హెల్ప్‌లైన్ 14446 సేవలు అందిస్తోంది.

### మా లక్ష్యం సుస్పష్టం

ప్రతి యువకుడూ వ్యసనం నుంచి విముక్తి పొంది తమ ఆకాంక్షలను సాధించగలిగేలా ఆరోగ్యవంతమైన, చైతన్యవంతమైన, సుస్థిరమైన భారత్‌ను నిర్మించడమే మా లక్ష్యం. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల హక్కులను పరిరక్షించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. ఎస్సీ/ఎస్టీ (అకృత్యాల నిరోధక) చట్టానికి చేసిన సవరణలు న్యాయపరమైన రక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాయి. 2014 నుంచి 8 లక్షలకు పైగా బాధితులకు ఆర్థిక సాయం, 2.57 లక్షల కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం అందించేందుకు రూ. 4,947 కోట్లకు పైగా మొత్తం విడుదలైంది. దాడులపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన జాతీయ హెల్ప్‌లైన్ (14566) అవగాహన కల్పించడంతోపాటు సకాలంలో తోడ్పాటు అందిస్తోంది. 'అటల్ వయో వందన యోజన' ద్వారా వృద్ధులకు సేవల సువిస్తరించాం. దీని ద్వారా 10 లక్షల మందికి పైగా వృద్ధులకు సాయం లభించింది. 'రాష్ట్రీయ వయోశ్రీ యోజన' ద్వారా 7.8 లక్షల మంది లబ్ధిదారులకు సహాయక పరికరాలు అందాయి. 14567 ఎల్డర్‌లైన్ అవసరమైన మానసిక, చట్టపరమైన తోడ్పాటును వారికి అందిస్తుంది. స్మైల్ పథకం కింద ఏర్పాటు చేసిన ఆశ్రయ గృహాలు, నైపుణ్య శిక్షణతో ట్రాన్స్‌జెండర్లకు సంక్షేమాన్ని పెంపొందిస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా వారికి ఆరోగ్య సేవలను అందిస్తున్నాం. జాతీయ పోర్టల్‌ద్వారా 31,000 కంటే ఎక్కువ ట్రాన్స్‌జెండర్ ధ్రువపత్రాలు జారీ అయ్యాయి.




కోవిడ్–19 మహమ్మారి ప్రభావానికి గురైన చిన్నారులపై 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' ద్వారా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం.

### అందరికీ సమానత్వం

ఈ విజయాలు గణాంకాలను మాత్రమే కాకుండా.. పరివర్తన చెందిన జీవితాలను, పునరుద్ధరించిన ఆశను సూచిస్తున్నాయి. అందరికీ సమానత్వం, గౌరవంఅనే రాజ్యాంగహామీ మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ సామాజిక న్యాయం చేరుకొనేలా మేం నిరంతరం కృషి చేస్తాం. సమానత్వమే పునాదిగా, న్యాయమే మార్గదర్శకంగా, మానవతే స్ఫూర్తిగా నిలిచే సమాజాన్ని నిర్మించాలనే మా సంకల్పం అచంచలమైనది. ఆవిష్కరణలకు, సున్నితత్వానికి, దృఢత్వానికి మన భవిష్యత్తు పిలుపునిస్తోంది. రాజ్యాంగ విలువల శక్తితో సమ్మిళిత వృద్ధి, సార్వత్రిక గౌరవం ఉన్న భారత్‌ను తయారుచేస్తామనే విశ్వాసంతో మేం ఉన్నాం. "జీవితం సుదీర్ఘంగా ఉండటం కంటే గొప్పగా ఉండటం ముఖ్యం" అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో ప్రతి భారతీయునికీ గౌరవం, సమానత్వం, అవకాశాలతో కూడిన జీవితాన్ని అందించేందుకు మేం నిరంతరం కృషి చేస్తాం.

♣♣♣

# పాక్స్‌సిలికా కూటమిలో చేరిక వ్యూహాత్మక ముందడుగు



"పాక్స్‌సిలికా కూటమి" లో భారతదేశం చేరడం భవిష్యత్తు సాంకేతిక రంగంలో అత్యంత కీలకమైన, వ్యూహాత్మకమైన ముందడుగు. ఏఐ, స్మార్ట్ ఫోన్లు, డిఫెన్స్ టెక్నాలజీకి అవసరమైన అరుదైన ఖనిజాలపై చైనా అధిపత్యానికి ఇది చెక్‌పెట్టే యోచన. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియాలతో చేతులు కలపడం ద్వారా భారత్ సొంతగా సెమికండక్టర్ చిప్స్ తయారుచేసే అతి పెద్ద గ్లోబల్ హబ్‌గా మారనుంది. ఇది ప్రపంచ టెక్నాలజీ సృష్టికర్తల్లో ఒకటిగా భారత్‌ను నిలబెట్టబోతుంది. భారత్‌ను ఆర్థికంగా ఉన్నతస్థానం అందించనుంది. మన జాతీయ భద్రతను సుస్థిరం చేయడమే కాకుండా మన యువతకు లక్షలాది హైఎండ్ ఉద్యోగాలను ఇస్తుంది.



**మకుటం శివ, భాజపా ఐటీ సెల్ కన్వీనర్**

### పాక్స్‌సిలికా కూటమి అంటే ?

'పాక్స్‌సిలికా' అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, వాటి తయారీకి అవసరమైన అరుదైన ఖనిజాల సరఫరా కోసం ఒక సురక్షితమైన, విశ్వసనీయమైన వ్యవస్థను నిర్మించేందుకు ఏర్పాటైన అంతర్జాతీయ వ్యూహాత్మక సాంకేతిక కూటమి. లాటిన్ భాషలో 'పాక్స్' అనగా శాంతి, సుస్థిరత అని అర్థం; భవిష్యత్తు సాంకేతికతకు మూలమైన 'సిలికాన్' (చిప్స్) ఆధారిత టెక్నాలజీ రంగంలో శాంతియుత ప్రగతిని సాధించాలనే ఉద్దేశంతో దీనికి ఈ పేరు పెట్టారు. ఈ కూటమిని అమెరికా విదేశాంగ శాఖ (ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల అండర్ సెక్రటరీ జాకబ్ హెల్బర్గ్) చొరవతో డిసెంబర్ 2025లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, చిప్స్, ఏఐకి అవసరమైన అరుదైన ఖనిజాల తవ్వకం, శుద్ధి రంగాల్లో చైనా గుత్తాధిపత్యం కొనసాగుతోంది. భవిష్యత్తులో ఈ ఏకస్వామ్యం వల్ల ఏర్పడే ఆర్థిక ఒత్తిళ్లు, సాంకేతిక బ్లాక్‌మెయిలింగ్ నుంచి ప్రజాస్వామ్య దేశాల ను కాపాడేందుకు అమెరికా దీనికి శ్రీకారం చుట్టింది. "ఆర్థిక భద్రతే జాతీయ భద్రత" అన్న ప్రాతిపదికన ఈ కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కూటమిలో ప్రారంభ సభ్యులుగా అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, యూకే, నెదర్లాండ్స్, ఇజ్రాయెల్, యూఏఈ, గ్రీస్, ఖతార్ వంటి దేశాలు ఉన్నాయి. తాజాగా 2026 ఫిబ్రవరి 20న న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్' వేదికగా భారతదేశం కూడా అధికారికంగా ఈ కూటమిలో చేరి కీలక భాగస్వామిగా అవతరించింది.  భవిష్యత్తు టెక్నాలజీకి అవసరమైన ముడిసరుకు కొరత రాకుండా సభ్య దేశాల మధ్య సమన్వయం చేస్తుంది. అరుదైన ఖనిజాల వెలికితీత, చిప్‌ల తయారీ, డేటా సెంటర్ల నిర్మాణం, పారదర్శకమైన ఏఐ అభివృద్ధిలో ఈ దేశాలు పరస్పరం సహకరించుకుంటాయి. గ్లోబల్ సప్లై చైన్‌లో కేవలం ఒక దేశంపైనే ఆధారపడటాన్ని తగ్గించి, ఉమ్మడి పెట్టుబడులతో ప్రత్యామ్నాయ మార్గాలను నిర్మిస్తుంది. అలాగే, సున్నితమైన భవిష్యత్ టెక్నాలజీలు శత్రుదేశాల చేతికి చిక్కకుండా సభ్యదేశాలు ఉమ్మడి భద్రతా నియమాలను పాటిస్తాయి.

### గుత్తాధిపత్యానికి చెక్ - వ్యూహాత్మక భద్రత:

ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, ఈవీలు, చిప్‌ల తయారీకి అవసరమైన 'అరుదైన ఖనిజాల' సరఫరా చైనా వంటి కొద్ది దేశాల గుత్తాధిపత్యంలో ఉంది. ఈ కూటమి ద్వారా అలాంటి గుత్తాధిపత్యానికి బ్రేక్ పడుతుంది. భవిష్యత్తులో వేరే దేశాలు మన ప్రగతిని అడ్డుకుంటూ బ్లాక్‌మెయిల్ చేయకుండా, ఆర్థిక ఒత్తిళ్లకు గురిచేయకుండా మన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవచ్చు. ఈ కూటమి ద్వారా సెమీకండక్టర్ల తయారీలో భారత్ తన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోగలదు. ప్రపంచంలోనే అత్యంత అధునాతన నానోమీటర్ చిప్స్‌ను భారతీయ యువ ఇంజనీర్లు ఇప్పటికే రూపొందిస్తున్నారు. ఈ కూటమి మద్దతుతో చిప్ తయారీకి అవసరమైన ముడిసరుకు (ఖనిజాలు) నిరాటంకంగా అందుతాయి. సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా కనీసం 10 లక్షల మంది నిపుణులు అవసరం. సాంకేతిక నైపుణ్యం ఉన్న భారతీయ యువతకు ఇది అతిపెద్ద ఉపాధి అవకాశంగా మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధికి అత్యంత శక్తివంతమైన కంప్యూటింగ్ వ్యవస్థలు (చిప్స్) కావాలి. అరుదైన ఖనిజాలు, ఏఐ రంగాల్లో ప్రత్యర్థులను సవాలు చేయగల నైపుణ్యం భారత్‌కు ఉంది కాబట్టి, రానున్న రోజుల్లో ఏఐ ఇన్నోవేషన్‌లో భారత్ కీలక పాత్ర పోషించనుంది. ఈ కూటమి ద్వారా టెక్నాలజీ రంగంలో అమెరికా, భారత్ మధ్య పరస్పర

సహకారం మరింత బలోపేతం అవుతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో మొదలై, ఇప్పుడు సాంకేతిక భాగస్వామ్యం వరకు రెండు దేశాల సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటాయి. పాక్స్‌సిలికాలో చేరడం అనేది కేవలం ఒక ఒప్పందం కాదు. 21వ శతాబ్దపు టెక్నాలజీ ప్రపంచంలో, ముఖ్యంగా సెమీకండక్టర్లు, ఏఐ రంగాల్లో, భారతదేశాన్ని ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టే వ్యూహాత్మక అడుగు.

**అరుదైన ఖనిజాలు అంటే :**

ఆవర్తన పట్టిక లోని 17 రసాయన మూలకాల సమూహాన్ని 'రేర్ ఎర్త్ మినరల్స్' లేదా 'అరుదైన ఖనిజాలు' అంటారు. వీటిలో 15 లాంథనైడ్లతో పాటు, స్కాండియం, యిట్రియం అనే మూలకాలు ఉంటాయి. ఉదాహరణలు: నియోడిమియం, సిరియం, లాంథనమ్, డిస్ప్రోసియం మొదలైనవి. ఈ ఖనిజాలు భూమి పొరల్లో పుష్కలంగానే ఉన్నాయి. కానీ ఇవి ఇనుము లేదా బొగ్గులాగా ఒకే చోట గుట్టలుగా దొరకవు. మట్టిలో చాలా తక్కువ శాతంలో, ఇతర మూలకాలతో కలిసిపోయి ఉంటాయి. వీటిని తవ్వి తీయడం, ఇతర రసాయనాల నుంచి వేరు చేయడం, శుద్ధి చేయడం అత్యంత సంక్లిష్టమైన, ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. ఈ శుద్ధి ప్రక్రియలో పర్యావరణానికి హాని కలిగించే వ్యర్థాలు కూడా భారీగా వస్తాయి. ఈ సాంకేతిక, పర్యావరణపరమైన సవాళ్ల కారణంగానే వీటిని "అరుదైనవి" అని పిలుస్తారు. సెమీకండక్టర్లు/చిప్స్ తయారీలో కీలకమైనవి. ఈ ఖనిజాలకు ప్రత్యేకమైన అయస్కాంత, కాంతినిచ్చే, విద్యుత్ లక్షణాలు ఉంటాయి. ఇవి లేకపోతే ఆధునిక టెక్నాలజీ మనుగడ కష్టం. చిప్స్‌ను సిలికాన్ వేఫర్ల (వృత్తాకారంలో ఉండే పలకలు) పై నిర్మిస్తారు. ఈ వేఫర్లను అద్దంలా అత్యంత నునుపుగా పాలిష్ చేయడానికి 'సిరియం' అనే అరుదైన ఖనిజాన్ని ఉపయోగిస్తారు. ఇది లేకపోతే చిప్స్ తయారీ సాధ్యం కాదు. మన స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు రోజురోజుకూ సన్నగా మారుతూనే, మరింత వేగంగా పనిచేస్తున్నాయి కదా! ట్రాన్సిస్టర్ల పరిమాణాన్ని నానోమీటర్ల స్థాయికి తగ్గించడానికి, మెరుగైన విద్యుత్ వాహకతను అందించడానికి లాంథనమ్, యిట్రియం వంటి ఖనిజాలను చిప్స్ తయారీలో వాడతారు. మన ఫోన్, టీవీస్క్రీన్లలో స్పష్టమైన రంగులు (ముఖ్యంగా ఎరుపు రంగు) కనిపించడానికి కొన్ని రేర్ ఎర్త్ మూలకాలే కారణం. కేవలం ఐటీ రంగమే కాదు, భవిష్యత్తులో రాబోయే గ్రీన్ టెక్నాలజీకి కూడా ఇవే ఆధారం. ఈవీల మోటార్లు అత్యంత శక్తివంతంగా పనిచేయాలంటే వాటిలో ఉండే బలమైన అయస్కాంతాలు కావాలి. ఇవి 'నియోడిమియం' అనే ఖనిజంతోనే తయారవుతాయి. గాలి మరలు, ఫైటర్‌జెట్స్ రాడార్లు, గైడెడ్ క్షిపణు ల్లో కూడా వీటి వినియోగం తప్పనిసరి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ ఖనిజాల తవ్వకంలో సుమారు 60%, శుద్ధి చేయడంలో 85% పైగా చైనా గుత్తాధిపత్యం నడుస్తోంది. ఒకవేళ ఏ భౌగోళిక రాజకీయ కారణాల వల్లైనా చైనా వీటి ఎగుమతులను ఆపేస్తే (గతంలో జపాన్‌పై చేసినట్లుగా), ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్, కార్ల తయారీ క్షణాల్లో స్తంభించిపోతుంది. ఈ ప్రమాదాన్ని పసిగట్టే, చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్, అమెరికా కలిసి 'పాక్స్‌సిలికా' కూటమి ద్వారా ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలను నిర్మించుకుంటున్నాయి.

**భారత్‌లో పెరగనున్న ఉద్యోగావకాశాలు**

పాక్స్‌సిలికా కూటమిలో చేరడం వల్ల భారతీయ యువతకు, ముఖ్యంగా ఇంజనీరింగ్, సైన్స్ చదువుతున్న విద్యార్థులకు, రాబోయే దశాబ్దంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. "సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా కనీసం 10 లక్షల (1 మిలియన్) మంది వృత్తి నిపుణులు అవసరం." ఈ కూటమి పుణ్యమా అని అరుదైన ఖనిజాల సరఫరాకు ఢోకా ఉండదు. భారీ కంపెనీలు తమ తయారీ కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేస్తాయి. దీనివల్ల స్థానికంగా ఎలాంటి ఉద్యోగాలు రాబోతున్నాయి. గత 20 ఏళ్లలో 'ఐటీ/సాఫ్ట్‌వేర్'రంగం భారతీయ యువత తలరాతను ఎలా మార్చేసిందో, రాబోయే 20 ఏళ్లలో ఈ 'సెమీకండక్టర్ , డీప్–టెక్' (హార్డ్‌వేర్) రంగం అంతకంటే ఎన్నో రెట్లు ఉపాధి అవకాశాలను సృష్టించబోతోంది. ఇది కేవలం కోడింగ్ చేసే వారికే కాకుండా, ఎలక్ట్రానిక్స్, కెమికల్, మెకానికల్ చదివే కోర్ బ్రాంచ్ విద్యార్థులకు ఒక స్వర్ణయుగం లాంటిది.

**చిప్ డిజైన్ :**

ప్రపంచంలో అత్యంత అధునాతన నానోమీటర్ చిప్స్‌ను ఇప్పటికే మన యువతే డిజైన్ చేస్తోంది. పాక్స్‌సిలికా కూటమితో ఇది మరింత ఊపందుకుంటుంది. వీఎల్ఎస్ఐ డిజైన్ ఇంజనీర్లు, సిస్టమ్ ఆర్కిటెక్ట్‌లు, సర్క్యూట్ వెరిఫికేషన్ ఇంజనీర్ల అవసరం పెరుగుతుంది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ చదివిన వారికి ఇందులో అత్యధిక అవకాశాలు ఉంటాయి.

**తయారీ - ఫ్యాబ్రికేషన్ :**

భవిష్యత్తులో మన దేశంలో చిప్స్ తయారు చేసే అతిపెద్ద 'ఫ్యాబ్' ప్లాంట్లు రాబోతున్నాయి. వీటిని నడపడానికి అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు కావాలి. ప్రాసెస్ ఇంజనీర్లు, కెమికల్ ఇంజనీర్లు, మెటీరియల్ సైంటిస్టులు, క్లీన్‌రూమ్ ఆపరేటర్లకు డిమాండ్ ఉంటుంది. కెమికల్ ఇంజనీరింగ్, మెకానికల్, మెటలర్జీ విద్యార్థులతో పాటు, పాలిటెక్నిక్/డిప్లొమా చేసిన వారికి ప్లాంట్ ఆపరేషన్స్‌లో భారీగా ఉద్యోగాలు వస్తాయి.

**అసెంబ్లీ - టెస్టింగ్ :**

తయారైన చిప్స్‌ను నేరుగా ఫోన్లలో వాడలేరు. వాటిని ప్యాకేజింగ్ చేసి, వందశాతం కచ్చితంగా పనిచేస్తున్నాయో లేదో టెస్ట్ చేయాలి. క్వాలిటీ కంట్రోల్ ఎనలిస్టులు, టెస్టింగ్ ఇంజనీర్లు, ఆటోమేషన్ స్పెషలిస్టులకు గిరాకీ ఉంటుంది. ఐటీఐ, డిప్లొమా, బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్/ఫిజిక్స్) చదివిన యువతకు ఈ విభాగంలో లక్షల్లో ఆపరేషన్స్ ఆధారిత ఉద్యోగాలు లభిస్తాయి.

**అరుదైన ఖనిజాల వెలికితీత -శుద్ధి :**

పాక్స్‌సిలికా కూటమి ప్రధాన లక్ష్యం అరుదైన ఖనిజాల తవ్వకం. ఈ మూలకాలను వెతికి, పర్యావరణానికి హాని కలగకుండా శుద్ధి చేయడం ఒక పెద్ద ఇండస్ట్రీగా మారబోతోంది.

# ఏఐ సదస్సు 2026 విశ్వవేదికపై సత్తా చాటిన భారత్

న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక భారత్ మండపంలో 2026 ఫిబ్రవరి 16 నుంచి 21 వరకు జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చరిత్రలో ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం. బ్రిటన్ (బ్లెచ్‌లీ పార్క్), దక్షిణకొరియా (సియోల్), ఫ్రాన్స్ (పారిస్) తర్వాత జరిగిన ఈ నాలుగో గ్లోబల్ ఏఐ సదస్సు.. గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాలు) ఆతిథ్యమిచ్చిన మొట్టమొదటి సదస్సు కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.5 లక్షల మంది సందర్శకులు, 100 దేశాలకు పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





వామరాజు సత్యమూర్తి

## న్యూఢిల్లీ డిక్లరేషన్ - 91 దేశాల మద్దతు

ఈ సదస్సులో అత్యంత కీలకమైన మైలురాయి 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' . సదస్సు ముగిసే సమయానికి 88 దేశాలు సంతకాలు చేయగా, ఆ తర్వాత మరో మూడు దేశాలు (బంగ్లాదేశ్, కోస్టారికా, గ్వాటెమాల) కలవడంతో మొత్తంగా 91 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి.

ఏఐ టెక్నాలజీ అనేది కొద్దిపాటి సంపన్న దేశాల గుత్తాధిపత్యంలో ఉండకూడదని, ప్రతిదేశం భద్రతను, సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ, దాని ప్రయోజనాలు ప్రపంచ మానవాళికి సమానంగా దక్కాలన్నదే ఈ డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశం.

ఈ సదస్సు ప్రధాన థీమ్ "విజన్ టు యాక్షన్" . అంటే ఏఐ గురించి కేవలం సమావేశాల్లో మాట్లాడుకోవడం కాకుండా, దాన్ని ఆచరణలో పెట్టి సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం. ఈ సదస్సును ప్రజలు, పర్యావరణం ప్రగతి అనే 'మూడు సూత్రాలు'., 7 వర్కింగ్ గ్రూపులనే 'ఏడు చక్రాలు' ఆధారంగా నిర్వహించారు. ఈ సదస్సు నూటికి నూరుశాతం తన లక్ష్యాన్ని సాధించిందని చెప్పవచ్చు. కేవలం మాటలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న దిగ్గజ టెక్ కంపెనీల నుంచి సుమారు 200 బిలియన్ల డాలర్లకు పైగా పెట్టుబడుల హామీలు ఈ సద స్సులో వచ్చాయి. ఏఐ వనరుల పంపిణీకి 'గ్లోబ ల్ ఏఐ ఇంపాక్ట్ కామన్స్' వంటి వేదికలను కూడా ఏర్పాటు చేశారు.

## ఏఐలో భారత్ ప్రవేశం - ప్రాతినిధ్యం

గ్లోబల్ ఏఐ రేసులో భారత్ కేవలం కన్స్యూమర్‌గా కాకుండా 'క్రియేటర్'గా తన స్థానాన్ని స్పష్టంగా ప్రకటించింది. ఏఐ మోడల్స్ ఎక్కువగా ఆంగ్ల భాషకే పరిమితమైన వేళ, భారత్ స్వదేశీ ఏఐ మోడల్స్‌పై దృష్టి పెట్టింది. ప్రభుత్వ మద్దతుతో నడిచే 'భారత్‌జెన్' సంస్థ 22 భారతీయ భాషల్లో పనిచేసే 'పరమ్ 2' అనే 17-బిలియన్ పారామీటర్ మోడల్‌ను విడుదల చేసింది. అలాగే 'సర్వమ్ ఏఐ', 'జ్ఞాని' వంటి దేశీయ స్టార్టప్‌లు తమ బహుభాషా ఏఐ మోడల్స్‌ను ప్రపంచానికి పరిచయం చేశాయి.

## కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్:

ఏఐ అభివృద్ధికి మూల మైన కంప్యూటింగ్ పవర్ (జీపీయూ) కోసం ఇండియా ఏఐ మిషన్ కింద అత్యంత చవకగా (గంటకు రూ. 65 చొప్పున) 38,000 జీపీయూలను అందుబాటులో ఉంచగా, ఇప్పుడు అదనంగా మరో 20,000 జీపీయూలను జోడిస్తున్నట్లు ప్రకటించి సత్తా చాటింది. అలాగే ఏఐ స్టార్టప్‌ల కోసం $1.1 బిలియన్ల ప్రభుత్వ వెంచర్ క్యాపిటల్ ఫండ్‌ను కేటాయించింది.

కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ సదస్సులో 'న్యూఢిల్లీ ఫ్రంటియర్ ఏఐ కమిట్‌మెంట్స్' అనే ఒక స్వచ్ఛంద ఒప్పందాన్ని ఆవిష్కరించారు. గ్లోబల్ టెక్ దిగ్గజాలతో పాటు భారతీయ ఆవిష్కర్తలు ఇందులో భాగస్వాములయ్యారు. దేశంలోని యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం కోసం 'నేషనల్ ఏఐ రీసెర్చ్ గ్రిడ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తన ప్రసంగంలో ప్రకటించారు. పక్షపాత రహిత ఏఐ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.

## ఐటీ నిపుణులు, సీఈఓల అభిప్రాయాలు

సదస్సుకు హాజరైన 40కి పైగా గ్లోబల్ సీఈఓ

లు, ఏఐ నిపుణులు భారత్ వృద్ధిపై ఆశాభావం వ్యక్తం చేశారు:

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, ఐఐటీ ఖరగ్ పూర్‌లో తన విద్యార్థి దశను గుర్తుచేసుకున్నారు. "ఏఐ అనేది మన జీవితకాలంలో చూస్తున్న అతిపెద్ద టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ మార్పు. ఇందులో భారత్ ప్రయాణం అసాధారణంగా ఉండబోతోంది" అని వ్యాఖ్యానించారు. గూగుల్ భారత్‌లో భారీ డేటా సెంటర్‌ను, సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

డారియో అమోడీ ఆంత్రోపిక్ ఏఐ సీఈఓ): క్లాడ్ ఏఐను అభివృద్ధి చేసిన ఆంత్రోపిక్ సంస్థ సీఈఓ మాట్లాడుతూ.. ప్రపంచంలో క్లాడ్ వినియోగిస్తున్న రెండవ అతిపెద్ద మార్కెట్ భారత్ అని పేర్కొన్నారు. బెంగళూరులో తమ సంస్థ తొలి కార్యాలయాన్ని తెరవనున్నట్లు ప్రకటించారు.

జితు వాస్వానీ డిజీ ఈఎక్స్ఈ సీఈఓ) – ఇతరులు: పారిశ్రామికవేత్తలు వ్యక్తం చేసిన ప్రధాన అభిప్రాయం ఒకటే.. "ఏఐ అనేది మనుషుల ఉద్యోగాలను లాక్కోదు, వారి ఉత్పాదకతను రెట్టింపు చేస్తుంది. ఎవరైతే ఏఐ తో కలిసి పనిచేయడం నేర్చుకుంటారో, వారికి అద్భుతమైన అవకాశాలు ఉంటాయి." భవిష్యత్తులో స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ అత్యంత ఆవశ్యకమని నిపుణులు తేల్చిచెప్పారు.

ఢిల్లీ ఏఐ సమిట్ 2026 కేవలం ఒక సాంకేతిక సదస్సు కాదు. ఇది ప్రపంచ ఏఐ ముఖచిత్రంపై భారత్ వేసిన బలమైన ముద్ర. ఒకప్పుడు టెక్నాలజీని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి, నేడు 91 దేశాలను ఏకతాటిపైకి తెచ్చి ఏఐ పాలసీలను నిర్దేశించే స్థాయికి భారత్ ఎదగడం ఈ సదస్సు సాధించిన అతిపెద్ద విజయం.

భారత్ 'ఏఐ సమిట్ 2026'ను నిర్వహించడం వెనుక అత్యంత పటిష్టమైన వ్యూహం, స్పష్టమైన లక్ష్యం ఉన్నాయి. ఈ సదస్సు ద్వారా భారత్ కేవలం ఒక ఈవెంట్‌ను నిర్వహించడమే కాకుండా, ప్రపంచ భవిష్యత్తును నిర్దేశించే ఏఐ టెక్నాలజీలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని భావించింది. భారత్ ఈ గ్లోబల్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం వెనుక ఉన్న ప్రధాన కారణాలు :




**గ్లోబల్‌సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాలు) గొంతుకగా మారడం:** సాధారణంగా కొత్త టెక్నాలజీలు, వాటి నియమ నిబంధనలను అమెరికా, యూరప్ వంటి పాశ్చాత్య దేశాలే శాసిస్తుంటాయి. కానీ, ఏఐ విషయంలో అలా జరగకూడదని, ఆసియా, ఆఫ్రికా వంటి వర్ధమాన దేశాల ప్రయోజనాలను కూడా కాపాడాలని భారత్ ఈ సదస్సు ద్వారా చాటిచెప్పింది.

**కన్జ్యూమర్ నుంచి 'క్రియేటర్'గా మారడం:** గత దశాబ్దాలుగా భారత్ ప్రపంచ టెక్నాలజీని వినియోగించుకునే అతిపెద్ద మార్కెట్‌గా మాత్రమే ఉంది. కానీ ఏఐ విషయంలో స్వయంగా ఆవిష్కర్తగా, లీడర్‌గా ఎదగాలని భారత్ నిర్ణయించుకుంది. మన దేశీయ ఏఐ సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించడానికి ఈ సదస్సును ఒక వేదికగా వాడుకుంది.

**పెట్టుబడులు, టాలెంట్ ఆకర్షణ:**

గ్లోబల్ టెక్ దిగ్గజాలను ఒకేవేదికపైకి తీసుకురావడం ద్వారా దేశీయ ఏఐ స్టార్టప్‌లకు, డేటా సెంటర్ల నిర్మాణా నికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం ఒక ముఖ్య ఉద్దేశం. (ఈ సదస్సులో వచ్చిన $ 200 బిలియన్ల పెట్టుబడుల హామీలే దీనికి నిదర్శనం).

**ఏఐ నియంత్రణకు గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్:**

ఏఐ వల్ల వచ్చే డీప్‌ఫేక్స్, సైబర్ దాడులు, ఉపాధి కోల్పోవడం వంటి ముప్పులను ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోడీ ప్రతిపాదించిన 'హీూచీూం ఫ్రేమ్‌వర్క్ ద్వారా, ఏఐ కి జవాబుదారీతనం తీసుకురావాలని భారత్ ప్రయత్నించింది.

భారత్ ఏఐ జ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరణ చేయాలనుకుంటోంది. ఏఐ టెక్నాలజీని కొద్దిమంది సంపన్నులు లేదా బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం నుంచి విడిపించి, సామాన్యులందరికీ అందుబాటులోకి తీసుకురావాలని గట్టిగా కోరుకుంటోంది. దీన్ని సాధించడానికి భారత్ అనుసరిస్తున్న విధానాలు ఇవి: యూపీఐ ద్వారా డిజిటల్ పేమెంట్లను, ఆధార్ ద్వారా గుర్తింపును భారత్ ఎలాగైతే సామాన్యులకు ఉచితంగా లేదా అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెచ్చిందో.. ఏఐ ని కూడా అదే 'పబ్లిక్ గుడ్' (ప్రజా ప్రయోజనం) తరహాలో అభివృద్ధి చేయాలని చూస్తోంది. ప్రస్తుతం ఉన్న ఛాట్‌జీపీటీ వంటి ప్రధాన ఏఐ మోడల్స్ ఎక్కువగా ఇంగ్లీషులోనే బాగా పనిచేస్తాయి. ఇది ఒకరకమైన వివక్ష. దీనిని ఛేదించడానికి భారత్ 'భాషిణి', 'భారత్ జెన్' వంటి సంస్థల ద్వారా తెలుగు, హిందీ, తమిళం వంటి 22 ప్రాంతీయ భాషల్లో ఏఐ మోడల్స్‌ను అభివృద్ధి చేస్తోంది. సొంత భాషలో ఏఐ ఉంటేనే అది గ్రామీణ ప్రజలకు చేరువవుతుంది.

ఏఐని డెవలప్ చేయాలంటే అత్యంత ఖరీదైన జీపీయూ లు కావాలి. చిన్న చిన్న స్టార్టప్‌లు, విద్యార్థులు వీటిని కొనలేరు. అందుకే ప్రభుత్వమే ఇండియా ఏఐ మిషన్‌కింద వేలాది జీపీయూలను సబ్సిడీ ధరలకు (గంటకు రూ. 65 కే) అందిస్తోంది. తద్వారా జ్ఞానాన్ని, ఆవిష్కరణలను ప్రజాస్వామ్యీకరిస్తోంది.

# కృత్రిమ మేధతో నవ శకానికి నాంది

## 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026'లో ప్రధాని మోదీ మార్గదర్శనం



ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026'ను భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి సహా 100 దేశాలకు పైగా విచ్చేసిన ప్రతినిధుల సమక్షంలో.. ఏఐ భవిష్యత్తుపై ప్రధాని మోదీ తన దార్శనికతను ఆవిష్కరించారు. ప్రపంచ జనాభాలో ఆరో వంతుకు పైగా ప్రాతినిధ్యం వహిస్తున్న భారత్‌లో ఈ సదస్సు జరగడం 'గ్లోబల్ సౌత్' (అభివృద్ధి చెందుతున్న దేశాల) సత్తాకు నిదర్శనమని ఆయన గర్వంగా ప్రకటించారు. 140 కోట్ల మంది భారతీయులు ఈ నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారని సభాముఖంగా తెలియజేశారు.

మానవ పరిణామ క్రమంలో నిప్పు, లిపి, వైర్‌లెస్ కమ్యూనికేషన్ల ఆవిష్కరణలు ఎలాగైతే నాగరికత గమనాన్ని మార్చాయో, కృత్రిమ మేధ కూడా అంతే స్థాయిలో పెను మార్పులకు నాంది పలకనుందని ప్రధాని మోదీ విశ్లేషించారు. అయితే, ఆ పాత ఆవిష్కరణల ప్రభావం ప్రపంచానికి తెలియడానికి దశాబ్దాలు పట్టగా, ఏఐ మాత్రం ఊహించని వేగంతో, లోతుగా మన జీవితాల్లోకి ప్రవేశిస్తోందన్నారు.

ఏఐని అణుశక్తితో పోల్చిన ప్రధాని, దానికి ఉన్న సృజనాత్మక, విధ్వంసక శక్తులను గుర్తుచే శారు. "ఏఐ భవిష్యత్తులో ఏం చేస్తుందన్నది కాదు.. ఏఐతో మానవాళి ఏం చేస్తుందన్నదే అసలు ప్రశ్న" అని ఆయన నొక్కిచెప్పారు. దానికి సరైన మార్గనిర్దేశం లేకపోతే విధ్వంసానికి దారితీస్తుందని, బాధ్యతాయుతంగా మలిస్తే అద్భుత పరిష్కారాలు ఇస్తుందని ఆయన హెచ్చరించారు. ఏఐ ఎప్పుడూ మానవ కేంద్రకంగానే ఉండాలన్నదే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. మనిషి ఏఐకి కేవలం ఒక 'డేటా పాయింట్'గా, ముడిసరుకుగా మారిపోకూడదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ ఎంతున్నా, దాని నియంత్రణ మనిషి చేతుల్లోనే ఉండాలంటూ.. జీపీఎస్ మనకు దారిచూపించినా, తుది నిర్ణయం మనదేనన్న ఉదాహరణను ప్రస్తావించారు.

'మేడ్ ఇన్ ఇండియా'.. ఏఐలో మన యువత సత్తా నూతన సాంకేతికతలపై మొదట్లో అపనమ్మకం ఉన్నప్పటికీ, నేటి యువత ఏఐని సొంతం చేసుకుంటున్న తీరు అద్భుతమని ప్రధాని ప్రశంసించారు. సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఉటంకిస్తూ.. వ్యవసాయం, భద్రత, దివ్యాంగులకు చేయూత వంటి రంగాల్లో మన యువత ఏఐతో చూపిస్తున్న పరిష్కారాలు 'మేడ్ ఇన్ ఇండియా' సామర్థ్యానికి ప్రతీకలన్నారు. ఇదే వేదికగా మూడు భారతీయ ఏఐ మోడళ్లు ఆవిష్కృతం కావడం మన యువ ప్రతిభకు, వైవిధ్యానికి అద్దం పడుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

### ప్రపంచానికి భారత్ కానుక: 'మానవ్' (MANAV)

ఈ ప్రతిష్టాత్మక వేదికపై నుంచి ఏఐ భవిష్యత్ పరిపాలన కోసం 'ఎంఏఎన్ఏవీ' (MANAV) అనే





సమగ్ర ప్రణాళికను ప్రధాని మోదీ ప్రపంచానికి అందించారు.

M – నైతికత (Moral): నైతిక విలువల పునాదులపై ఏఐ వ్యవస్థలు నిర్మాణం కావాలి.

A – జవాబుదారీతనం (Accountability): ఏఐ నిర్వహణలో పారదర్శకత, సరైన పర్యవేక్షణ ఉండాలి.

N – జాతీయ సార్వభౌమత్వం (National Sovereignty): వ్యక్తుల సమాచారం (డేటా) పై పూర్తి హక్కులు వారికే ఉండాలి.

A – అందుబాటు (Accessibility): ఏఐ ఫలాలు అందరికీ చేరాలి, ఎవరి గుత్తాధిపత్యంలోనూ ఉండకూడదు.

V – చట్టబద్ధత (Verification): ఏఐ వ్యవస్థలు చట్టబద్ధంగా, అందరూ ఆమోదించేలా ఉండాలి.

## డీప్‌ఫేక్‌లపై యుద్ధం.. డిజిటల్ లేబుల్స్

ఏఐ వల్ల వస్తున్న ప్రమాదాలను కూడా ప్రధాని విస్మరించలేదు. డీప్‌ఫేక్‌లు, తప్పుడు సమాచారం స్వేచ్ఛాయుత సమాజాలకు పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా, ప్యాక్ చేసిన ఆహారంపై 'పోషకాల లేబుల్' ఉన్నట్లే, డిజిటల్ కంటెంట్‌కు కూడా అది ఏఐ ద్వారా తయారైందా లేదా అన్న 'ప్రామాణికతా లేబుల్' (వాటర్‌మార్క్) తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏఐ వినియోగం ఎప్పుడూ కుటుంబ పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. "సూర్యరశ్మి అత్యుత్తమ క్రిమినాశిని" అన్న నానుడిని గుర్తుచేస్తూ.. ఏఐ అభివృద్ధిలో పారదర్శకతే (ఓపెన్ సోర్స్) అసలైన రక్షణ కవచమని, దీనిని దాచాల్సిన ఆస్తిగా చూడకూడదని స్పష్టం చేశారు.



## ఉద్యోగాలకు ముప్పు కాదు.. సరికొత్త అవకాశాలు

ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అపోహలను ప్రధాని పటాపంచలు చేశారు. ఇంటర్నెట్ వచ్చినప్పుడు కూడా ఎన్నో భయాలు ఉండేవని, కానీ అది ఎన్ని కోట్ల ఉద్యోగాలను సృష్టించిందో మనం చూశామన్నారు. ఏఐ కూడా మన పనిని మరింత సులభతరం చేసి, ఉత్పాదకతను పెంచుతుందన్నారు. మనుషులు, మేధో వ్యవస్థలు కలిసి పనిచేసే నవ యుగం రాబోతోందని, సృజనాత్మకమైన, అధిక విలువ కలిగిన కొత్త ఉద్యోగాలు వస్తాయని యువతకు దిశానిర్దేశం చేశారు. నిరంతర అభ్యాసం, నైపుణ్యాల సాధనను ఒక సామూహిక ఉద్యమంగా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## "మేక్ ఇన్ ఇండియా.. ఫర్ ది వరల్డ్"

"సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్, సురక్షితమైన డేటా సెంటర్ల రంగాల్లో భారత్ ఒక పటిష్టమైన వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మిస్తోందని మోదీ ప్రపంచానికి చాటిచెప్పారు. మన వైవిధ్యం, యువ జనాభా, ప్రజాస్వామ్య విలువలే మన బలాలు అన్నారు. "భారత్‌లో రూపొందించండి, అభివృద్ధి చేయండి.. ప్రపంచానికి, మానవాళికి అందించండి" అని అంతర్జాతీయ టెక్ సమాజాన్ని ఆహ్వానిస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రధాని మోడీ మలేషియా పర్యటన



(ఏఐటీఐజీఏ) సమీక్షను ఇరు దేశాలు స్వాగతిం చాయి. ద్వైపాక్షిక వాణిజ్యంలో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పర్యటనలోని ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ నెగారా మలేషియాల కృషితో వాణిజ్య లావాదేవీలన్నీ నేరుగా భారత రూపాయి, మలేషియా రింగిట్‌లలో జరిగేలా వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలలో భారీ పెట్టుబడులను ఆహ్వానించారు. ఆర్థిక అనుసంధానతను పెంచే దిశగా భారతదేశానికి చెందిన 'ఎన్‌పీసీఐ' (యూపీఐ సిస్టమ్), మలేషియాకు చెందిన 'పేనె

## భారత్ - మలేషియా బంధం: సరికొత్త వ్యూహాత్మక శిఖరాలకు స్నేహబంధం

మలేషియా ప్రధానమంత్రి దాతో సెరీ అన్వర్ ఇబ్రహీం ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 ఫిబ్రవరి 7, 8 తేదీల్లో మలేషియాలో పర్యటించారు. 1957లో దౌత్య సంబంధాలు ఏర్పడినప్పటి నుంచి ఈ రెండు దేశాలు పరస్పర గౌరవం, ఉమ్మడి విలువల ఆధారంగా బలమైన బంధాన్ని నిర్మించుకున్నాయి. 2024 ఆగస్టులో ఈ బంధం 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' (సీఎస్‌పీ) స్థాయికి చేరుకుంది. ఈ తాజా పర్యటన ఆ భాగస్వామ్యానికి మరింత పదును పెట్టింది. పుత్రజయలోని పెర్దానా పుత్రా కాంప్లెక్స్‌లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. రాజకీయాలు, రక్షణ, సముద్రయానం, వాణిజ్యం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఇంధనం, విద్య, పర్యాటకం సహా అనేక రంగాల్లో సహకారాన్ని విస్తరించుకోవాలని ఇరువురు నాయకులు విస్తృత స్థాయిలో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపారు. రాజకీయ, చట్టసభల సహకారం క్రమం తప్పకుండా ఉన్నత స్థాయి పర్యటనలు జరుపుకోవడం ద్వారా పరస్పర అవగాహన పెరుగుతుందని నాయకులు అంగీకరించారు. ఫారిన్ ఆఫీస్ కన్సల్టేషన్స్, జాయింట్ కమిషన్ మీటింగ్స్ వంటి వేదికల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ఉన్న ఉమ్మడి గౌరవంతో చట్టసభల ప్రతినిధుల మార్పిడిని పెంచాలని నిర్ణయించారు. ఇటీవల భారత పార్లమెంటరీ బృందాలు మలేషియాను సందర్శించడాన్ని, అలాగే భారత్‌లో జరిగిన కామన్వెల్త్ సదస్సుకు మలేషియా స్పీకర్ హాజరుకావడాన్ని నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ఆర్థిక లావాదేవీల్లో నయా విప్లవం: వాణిజ్యం, పెట్టుబడులు భారతదేశాన్ని తమ అత్యుత్తమ ప్రపంచ ఆర్థిక భాగస్వామిగా మలేషియా పరిగణించింది. ఆసియాన్-భారత్ వస్తువుల వాణిజ్య ఒప్పందం

ట్' మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దీనివల్ల పర్యాటకులు, విద్యార్థులకు అత్యంత సులభమైన సరిహద్దు చెల్లింపుల సదుపాయం లభిస్తుంది. సాంకేతికత, ఆహార భద్రతలో చేయూత కృత్రిమ మేధ, సైబర్ భద్రత రంగాల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి 'మలేషియా-ఇండియా డిజిటల్ కౌన్సిల్' (ఎంఐడీసీ) అధికారికంగా ఏర్పాటైంది. ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో సరఫరా వ్యవస్థను స్థిరంగా ఉంచడానికి ఇరు దేశాలు సహకరించుకోనున్నాయి. ఐఐటీ-మద్రాస్ గ్లోబల్, మలేషియా అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ అకాడమీల మధ్య



బంధం దీనికి పునాది వేసింది. ఆహార భద్రత విషయంలో ఒకరికొకరు అండగా నిలవాలని తీర్మానించారు. భారతదేశానికి పామాయిల్‌ను నిరంతరాయంగా సరఫరా చేస్తామని మలేషియా హామీ ఇచ్చింది. కేవలం ఎగుమతులకే పరిమితం కాకుండా పామాయిల్ ఆధారిత ఉత్పత్తుల తయారీలోనూ ఇరు దేశాలు కలిసి అడుగులేయనున్నాయి.

రక్షణ రంగం, ఉగ్రవాద నిర్మూలన సైనిక విన్యాసాలు, రక్షణ రంగ పరిశ్రమల సహకారంతో రెండు దేశాల భద్రతా బంధం పటిష్ఠంగా మారింది. రాజస్థాన్‌లో ఇరు దేశాల సైన్యాలు సంయుక్తంగా నిర్వహించిన 'హరిమౌ శక్తి' విన్యాసాల విజయాన్ని నాయకులు ప్రశంసించారు. ఐఎన్ఎస్ సహ్యాద్రి, ఐఎన్ఎస్ సంధ్యాయక్ నౌకల మలేషియా పర్యటనలతో సముద్రయాన సంబంధాలు మరింత బలపడ్డాయి. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అడ్డుకోవడంతో పాటు, ఆధునిక సాంకేతికతను ఉగ్రవాదులు వాడుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. 2026లో మలేషియా వేదికగా జరగనున్న అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలకు భారత్ సహ-అధ్యక్షత వహించనుంది.

సాంస్కృతిక వారసత్వం, విద్యా సంబంధాలు ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి వీసా నిబంధనలను భారీగా సడలించారు. పర్యాటక రంగ అభివృద్ధికి 'విజిట్ మలేషియా 2026', 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' కార్యక్రమాలకు పరస్పరం సహకారం అందించుకోనున్నారు. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి విమాన సర్వీసులను పెంచేందుకు అంగీకారం కుదిరింది. విద్యారంగంలో చారిత్రాత్మక ముందడుగు పడింది. ప్రతిష్టాత్మక మలేయా విశ్వవిద్యాలయంలో 'తిరువళ్లువర్ పీఠం', 'తిరువళ్లువర్ కేంద్రం' ఏర్పాటుకు ఆమోదం లభించింది. వృత్తి విద్యా శిక్షణ (టీవీఈటీ) రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల సృష్టికి ఉమ్మడి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఆరోగ్య రంగంలో భారతీయ సంప్రదాయ వైద్యానికి (టీఐఎం) మలేషియా ఆసుపత్రుల్లో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. హోమియోపతి పరిశోధనల్లో ఇరు



దేశాల వైద్య సంస్థల మధ్య ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది.

పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ వేదికలపై మద్దతు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా మలేషియా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసింది. భారతదేశం ప్రారంభించిన 'అంతర్జాతీయ పెద్దపులుల కూటమి' (ఐబీసీఏ)లో మలేషియా వ్యవస్థాపక సభ్యదేశంగా చేరింది. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కో వడానికి రెండు దేశాల విపత్తు నిర్వహణ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. అంతర్జాతీయ వేదికలపై రెండుదేశాలు ఒకరికొకరు అండగా నిలవాలని నిర్ణయించాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని మలేషియా గట్టిగా సమర్థించింది. 2026లో బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్షత వహించనుండగా, ఆ కూటమిలో మలేషియాకు పూర్తిస్థాయి సభ్యత్వం దక్కేలా భారత్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల (యూఎన్‌సీఎల్ఓఎస్) ప్రకారం స్వేచ్ఛాయుత నౌకాయానం సాగాలని, ఆసియాన్ దేశాల ఐక్యతను కాపాడాలని ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

అవినీతి నిర్మూలన, సామాజిక భద్రత, దృశ్య శ్రవణ సహ-నిర్మాణం వంటి పలు కీలక ఒప్పందాలపై ఇరు పక్షాలు అధికారికంగా సంతకాలు చేశాయి. ప్రధాని మోదీ పర్యటన ఆసాంతం మలేషియా ప్రభుత్వం చూపిన విశేష ఆదరణకు ఆయన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలో భారతదేశంలో అధికారిక పర్యటన చేయాల్సిందిగా మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంను మోదీ సాదరంగా ఆహ్వానించారు. ఈ పర్యటనతో భారత్, మలేషియా దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# వ్యూహాత్మక భాగస్వామ్యంలో నూతన శకం



## భారత్‌లో బ్రెజిల్ అధ్యక్షుడి పర్యటన

ప్రధాని శ్రీ నరేంద్రమోడీ ప్రత్యేక ఆహ్వానం మేరకు బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా 2026 ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు భారత్‌లో పర్యటించారు. ఫిబ్రవరి 19, 20 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన రెండవ 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం ఫిబ్రవరి 21న ప్రధాని మోదీతో హైదరాబాద్ హౌస్‌లో అత్యంత కీలకమైన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పదిహేను మందికి పైగా ఉన్నతస్థాయి ప్రతినిధులు, మంత్రులు, వ్యాపారవేత్తల బృందంతో విచ్చేసిన అధ్యక్షుడు లూలాకు రాష్ట్రపతి భవన్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత దృఢంగా మార్చింది.

### వ్యూహాత్మక భాగస్వామ్యం - ఐదు మూలస్తంభాలు

గత ఏడాది (2025 జూలై) ప్రధాని మోదీ బ్రెజిల్ పర్యటనలో తీసుకున్న నిర్ణయాలకు కొనసాగింపుగా ఈ చర్చలు సాగాయి. 2026 లో భారత్ వేదికగా జరగనున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు పూర్తి మద్దతు ఇస్తామని బ్రెజిల్ అధ్యక్షుడు స్పష్టం చేశారు. రాబోయే దశాబ్ద కాలానికి రెండు దేశాల సహకారం ప్రధానంగా ఐదు మూలస్తంభాలపై ఆధారపడి ఉంటుందని నేతలు పునరుద్ఘాటించారు. అవి
రక్షణ, భద్రతా రంగాలు, ఆహార, పోషక భద్రత, ఇంధనమార్పిడి, వాతావరణ మార్పుల నివారణ, డిజిటల్ పరివర్తన, నూతన సాంకేతికతలు, వ్యూహాత్మక పారిశ్రామిక భాగస్వామ్యాలు.

### భవిష్యత్తు కోసం డిజిటల్ భాగస్వామ్యం

మానవాళి సమగ్ర వృద్ధి కోసం కృత్రిమ మేధను బాధ్యతాయుతంగా ఉపయోగించడంపై ఇరు దేశాలు ప్రత్యేక దృష్టి సారించాయి. 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో బ్రెజిల్ పాల్గొనడాన్ని భారత్ ప్రశంసించింది. విద్యా రంగంలో ఏఐ వినియోగం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి 'డిజిటల్ పార్టనర్‌షిప్ ఫర్ ది ఫ్యూచర్' అనే ఉమ్మడి ప్రకటనపై సంతకాలు చేశారు. వాతావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతికతను వాడుకుంటూ 'ఓపెన్ ప్లానెటరీ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ' ప్రారంభానికి ఇరు దేశాలు మద్దతు పలికాయి. యువతలో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉమ్మడి హ్యాకథాన్‌లు నిర్వహించాలని నిర్ణయించారు.

### ఆర్థిక వృద్ధి, వాణిజ్య విస్తరణ

2024లో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 25.5 శాతం వృద్ధి చెందడం పట్ల నేతలు హర్షం వ్యక్తం చేశారు. 2030 నాటికి ఈ వాణిజ్యాన్ని 30 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. వ్యాపారపరమైన అడ్డంకులను తొలగించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగంలో నైపుణ్యాల మార్పిడికి ఒక ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకున్నారు. భారత్ – మెర్కోసూర్ (MERCOSUR) ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాన్ని మరింత విస్తరించి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులను పెంచాలని తీర్మానించారు. ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్స్ ఆఫ్ ఆరిజిన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా వాణిజ్య లావాదేవీల్లో మరింత పారదర్శకత రానుంది.

### ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఆరోగ్య రంగంలో భారత్, బ్రెజిల్ భాగస్వామ్యం సత్ఫలితాలను ఇస్తోంది. అత్యవసర ఔషధాలు, క్యాన్సర్ మందుల తయారీలో సాంకేతిక బదిలీకి అంగీకారం కుదిరింది. భారతీయ ఔషధ నియంత్రణ సంస్థ (CDSCO), బ్రెజిల్ సంస్థ (ANVISA) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా నాణ్యమైన మందులు రెండు దేశాల సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. ఆయుర్వేదం, యోగా లాంటి సంప్రదాయ వైద్య విధానాల అభివృద్ధికి ఉమ్మడి వర్కింగ్

గ్రూప్‌ను మరింత క్రియాశీలం చేయనున్నారు.

### రక్షణ, అంతరిక్షం, ఉగ్రవాద నిర్మూలన

రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' విధానాన్ని బ్రెజిల్ రక్షణ పరిశ్రమతో అనుసంధానించాలని నేతలు నిర్ణయించారు. ఇందులో భాగంగా స్కార్పీన్ తరగతి జలాంతర్గాముల నిర్వహణ కోసం మజాగాన్ డాక్ లిమిటెడ్‌తో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల రూపకల్పన, సైబర్ భద్రతలో సహకారాన్ని పెంచుకోనున్నారు. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఇరుదేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం, న్యూఢిల్లీలో జరిగిన ఉగ్రదాడులను బ్రెజిల్ తీవ్రంగా తప్పుబట్టింది. ఉగ్రవాదులకు అందుతున్న ఆర్థిక వనరులను నిరోధించడానికి ప్రపంచ దేశాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణుల అక్రమ రవాణా, అక్రమ మైనింగ్ లాంటి పర్యావరణ నేరాలను అరికట్టేందుకుసైతం ఏకాభిప్రాయానికి వచ్చారు.

### ఇంధన పరివర్తన - వాతావరణ మార్పులు

COP30 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిన బ్రెజిల్‌ను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. అడవుల సంరక్షణ కోసం బ్రెజిల్ చేపట్టిన వినూత్న 'ట్రాపికల్ ఫారెస్ట్ ఫరెవర్ ఫెసిలిటీ'కి భారత్ పూర్తి మద్దతు ప్రకటించింది. జీవ ఇంధనాలు, సౌర, పవన విద్యుత్ వినియోగాన్ని 2035 నాటికి నాలుగు రెట్లు పెంచాలనే లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతలకు అత్యంత అవసరమైన అరుదైన భూమి ఖనిజాలు (Rare Earth Minerals), క్లిష్టమైన లోహాల తవ్వకం, శుద్ధి రంగంలో కలిసి పనిచేయడానికి చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. చమురు, గ్యాస్ అన్వేషణలో ఉమ్మడి ప్రాజెక్టులు చేపట్టనున్నారు. విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కూటమికి (CDRI) 2026-28 కాలానికి బ్రెజిల్ కో-చైర్‌గా వ్యవహరించనుంది.





### వ్యవసాయం, గ్లోబల్ సౌత్ భాగస్వామ్యం

ప్రపంచ ఆహార ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న ఈ రెండు దేశాలు వ్యవసాయ వ్యవస్థలను మరింత పటిష్టం చేయడానికి కట్టుబడి ఉన్నాయి. రెండు దేశాల వాతావరణ పరిస్థితుల ఆధారంగా వ్యవసాయ ఎగుమతులను పెంచుకోనున్నారు. జంతు జన్యుశాస్త్రం, పశువుల పోషణ, నానో ఎరువుల వినియోగంపై ఉమ్మడి పరిశోధనలు ముమ్మరం చేయనున్నారు. 'మైత్రి 2.0' (MAITRI 2.0) క్రాస్-ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రామ్ ద్వారా ఆవిష్కర్తల మధ్య సహకారాన్ని పెంచుతారు. మరోవైపు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (UNSC) సంస్కరణలు తక్షణ అవసరమని స్పష్టం చేశారు. 2028-29 కాలానికి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు బ్రెజిల్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

### ప్రజల మధ్య సంబంధాలు

రెండు దేశాల ప్రజల రాకపోకలను సులభతరం చేసేందుకు ఐదు నుంచి పది సంవత్సరాల కాలపరిమితితో బహుళ-ఎంట్రీ (Multi - entry) టూరిస్ట్, బిజినెస్ వీసాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహిస్తూనే మానవ అక్రమ రవాణాను అరికట్టనున్నారు. సినిమా, టెలివిజన్ రంగాల్లో ఉమ్మడి నిర్మాణాల కోసం సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ (SRFTI), బ్రెజిల్ విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. భారతీయ విద్యార్థులకు బ్రెజిల్‌లో విద్యావకాశాలు మెరుగుపడనున్నాయి.

ఈ పర్యటనలో డిజిటల్ భాగస్వామ్యం, ఖనిజాల అన్వేషణ, ఎంఎస్ఎంఈ, ఫార్మా రంగాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల మధ్య డజనుకు పైగా కీలక ఒప్పందాలు జరిగాయి. సీఎస్ఐఆర్ (CSIR), బ్రెజిల్ మేధో సంపత్తి కార్యాలయాల మధ్య భారతీయ సాంప్రదాయ విజ్ఞాన డిజిటల్ లైబ్రరీ (TKDL) ఒప్పందం ఇందులో అత్యంత విశేషమైనది. ఆర్థిక ప్రగతి, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న భారత్-బ్రెజిల్ స్నేహబంధం రాబోయే రోజుల్లో ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని ఈ ఉమ్మడి ప్రకటన స్పష్టం చేసింది.

# ప్రధాని మోడీ ఇజ్రాయేల్ పర్యటన




## భారత్ - ఇజ్రాయెల్ స్నేహబంధంలో సరికొత్త అధ్యాయం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆహ్వానం మేరకు ఆ దేశంలో అత్యంత చారిత్రాత్మక పర్యటించారు. గతంలో 2017లో మోడీ ఇజ్రాయెల్ పర్యటన, దానికి ప్రతిస్పందనగా 2018లో నెతన్యాహు భారత పర్యటనలు ద్వైపాక్షిక సంబంధాలకు అత్యంత గట్టి పునాది వేశాయి. తాజా భేటీలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఇరువురు నేతలు ఒక దృఢమైన నిర్ణయం తీసుకున్నారు. దానికి ప్రతీకగా తమ బంధానికి 'శాంతి, ఆవిష్కరణలు, సంపద కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' అని నామకరణం చేశారు.

### సాంకేతికత, నూతన ఆవిష్కరణల్లో ఉమ్మడి ప్రయాణం

సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలతో ఉమ్మడి ప్రగతి సాధించాలన్నది ఈ పర్యటనలోని ప్రధాన ఎజెండా. ఇజ్రాయెల్ దేశపు ప్రపంచస్థాయి సాంకే తిక నైపుణ్యం, భారతీయ యువతలోని అపారమైన ప్రతిభ, తయారీ సామర్థ్యం ఏకమైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఇరువురు నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ముఖ్యంగా కృత్రిమ మేధ, సైబర్ భద్రత, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అంతరిక్ష



పరిశోధనల రంగాల్లో కలిసి పనిచేసేందుకు పూర్తిస్థాయి అంగీకారం కుదిరింది. ఉమ్మడి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో జాయింట్ రీసెర్చ్ ఫండ్ నిధులను 1 మిలియన్ డాలర్ల నుంచి 1.5 మిలియన్ డాలర్లకు పెంచారు. సైన్స్ అండ్ టెక్నాలజీపై జాయింట్ కమిషన్‌నుకూడా ఏర్పాటు చేశారు. ఇస్రో, ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీలు అంతరిక్ష స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ సరికొత్త ప్రాజెక్టులు చేపట్టనున్నాయి. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు ఈ సాంకేతిక బదిలీ ఎంతగానో ఉపయోగపడుతుంది.

### సైబర్ భద్రత, రక్షణ రంగాల్లో పటిష్ఠ అడుగులు

రక్షణ రంగంలో నవంబర్ 2025లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఈ సహకారాన్ని మరింత విస్తృతంచేయాలని నిర్ణయించారు. డిజిటల్ యుగంలో సైబర్ భద్రత అత్యంత కీలకంగా మారింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలను సైబర్ దాడుల నుంచి సమర్థవంతంగా రక్షించేందుకు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్ రూపొందించారు. ఇందులో భాగంగా భారతదేశంలో ప్రత్యేకంగా 'ఇండియా–ఇజ్రాయెల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ సైబర్ సెక్యూరిటీ'ని ఏర్పాటు చేయడానికి కీలకమైన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సంతకాలు చేశారు.

### ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ

ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ఈ పర్యటనలో ప్రత్యేక దృష్టి సారించారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముసాయిదాపై చర్చలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అద్భుతమైన భారతీయ డిజిటల్ చెల్లింపులవ్యవస్థ 'యూపీఐ' పనితీరును ప్రధాని నెతన్యాహు ప్రత్యేకంగా ప్రశంసించారు. దీని ఫలితంగా యూపీఐతో పాటు ఇజ్రాయెల్ దేశపు వేగవంతమైన చెల్లింపుల వ్యవస్థ 'మాసావ్'ను అనుసంధానం చేయడానికి మార్గం సుగమమైంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , మాసావ్‌ల మధ్య కుదిరిన ఈ ఒప్పందం వల్ల భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సరిహద్దు ఆర్థిక లావాదేవీలు అత్యంత వేగంగా, సులభతరంగా మారనున్నాయి.

### వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ

నీటి పరిరక్షణ, అధునాతన వ్యవసాయ రంగాల్లో ఇజ్రాయెల్ నైపుణ్యం ప్రపంచానికే ఆదర్శం. ఈ నైపుణ్యాన్ని భారతీయ రైతాంగానికి అందించేందుకు ఇప్పటికే దేశవ్యాప్తంగా 35 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' విజయవంతంగా పనిచేస్తున్నాయి. వీటి ద్వారా దాదాపు పది లక్షల మందికి పైగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో మెరుగైన శిక్షణ ఇచ్చారు. తాజా ఒప్పందాలతో మురుగునీటి శుద్ధి, సముద్రపు నీటిని తాగునీరుగా

మార్చే డిశాలినేషన్ ప్రక్రియ, గంగా నది ప్రక్షాళన ప్రాజెక్టుల్లో ఇజ్రాయెల్ సాంకేతికతను విస్తృతంగా వినియోగించనున్నారు. వాతావరణ మార్పులను అరికట్టేందుకు, జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ఉమ్మడిగా పోరాడాలని నిర్ణయించారు.

## భారతీయులకు భారీగా ఉపాధి అవకాశాలు

ఈ ద్వైపాక్షికచర్చల్లో భారతీయ సామాన్య ప్రజలకు అత్యంత లాభదాయకమైన అంశం ఉపాధి కల్పన. రాబోయే ఐదేళ్లలో అదనంగా ఏకంగా 50,000 మంది భారతీయ కార్మికులకు ఇజ్రాయెల్‌లో మెరుగైన ఉపాధి కల్పించనున్నారు. భవన నిర్మాణ రంగం, భారీ తయారీ రంగం, రెస్టారెంట్లు, వృద్ధులు, రోగుల సంరక్షణ (కేర్ గివింగ్) విభాగాల్లో మన వారికి అపారమైన అవకాశాలు లభించనున్నాయి. కార్మికులకు పూర్తి భద్రత, మెరుగైన చట్టపరమైన హక్కులు దక్కేలా పలు పత్యేక ప్రోటోకాల్స్‌పై ఇరు ప్రభుత్వాలు సంతకాలు చేశాయి. సమస్యల సత్వర పరిష్కారానికి ఒక జాయింట్ కోఆర్డినేషన్ కమిటీని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## విద్య, భవిష్యత్ తరాల నిర్మాణం

జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా వేగంగా ఎదగడానికి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రఖ్యాత నలంద విశ్వవిద్యాలయం, ఇజ్రాయెల్‌లోని హిబ్రూ జెరూసలెం విశ్వవిద్యాలయాల మధ్య ఒకఅద్భుతమైన అవగాహన ఒప్పందం కుదిరింది. దీనివల్ల విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా విద్యాబోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకాన్ని పెంపొందించడంపై ఒక చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. నూతన జాతీయ విద్యా విధానం – 2020 స్ఫూర్తిని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వివరించారు.



ఉగ్రవాదంపై ఉక్కుపాదం – ప్రపంచ శాంతి సరిహద్దు ఉగ్రవాదాన్ని, దానికి మద్దతు ఇచ్చే శక్తులను రెండు దేశాలు అత్యంత తీవ్రంగా ఖండించాయి. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం దాడి, ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఇటీవల జరిగిన ఉగ్ర ఘటనలను వారు తీవ్రంగా తప్పుబట్టారు. గాజాలో శాంతి స్థాపనకు, అక్కడ నెలకొన్న ఘర్షణలను నివారించడానికి అమెరికా తీసుకున్న చొరవను స్వాగతించారు. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలను సులభతరం చేసే 'ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్ ' ప్రాజెక్టులో ఇజ్రాయెల్ కీలక పాత్ర పోషించడంపై కూడా ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

## కీలక ఒప్పందాల సారాంశం

ఈ చారిత్రాత్మక పర్యటనలో ఇరు దేశాలు మొత్తం 16 కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వీటిలో ఏఐలో సహకారం, విద్యా బోధనలో కృత్రిమ మేధ వినియోగం, సైబర్ సెక్యూరిటీ కేంద్రం ఏర్పాటు, వ్యవసాయ పరిశోధనలు యూపీ ఐ–మాసావ్ అనుసంధానం, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం, ఖనిజాల అన్వేషణ, మత్స్యశాఖ అభివృద్ధి తదితర అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఒప్పందాలు ఉన్నాయి. మొత్తంగా చూస్తే భారత ప్రధానమంత్రి మోదీ ఇజ్రాయెల్ పర్యటన అన్ని రంగాల్లో అద్భుత విజయాలను సాధించింది. భారత దేశపు మానవ వనరులు, ఇజ్రాయెల్ దేశపు సాంకేతిక నైపుణ్యాలు ఏకమైతే ఉపాధి, రక్షణ, ఆర్థిక రంగాల్లో ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ఒప్పందాలు ప్రపంచానికి స్పష్టం చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యం ఆవిష్కరణలు, ఉమ్మడి విజయాలతో నూతన శిఖరాలను చేరుకోవడం ఖాయం.



# సాంకేతిక భవిష్యత్తుకు మార్గదర్శనం



## ఫిబ్రవరి 22న ప్రసారమైన 'మన్ కీ బాత్'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

'మన్ కీ బాత్' (మనసులోని మాట) కార్యక్రమం కేవలం ఒక రేడియో ప్రసారం మాత్రమే కాదు, ఇది వంద కోట్ల పైచిలుకు భారతీయుల ఆకాంక్షలకు, విజయాలకు, సాఫల్యాలకు ఒక శక్తిమంతమైన దర్పణం. మనపౌరులు సాధిస్తున్న అద్భుతమైన విజయాలను, అసాధారణమైన ఆవిష్కరణలను యావత్ ప్రపంచానికి చాటిచెప్పే ఒక అద్భుతమైన వేదికఇది. ఈరోజు మనం ఈ కార్యక్రమంలో సాంకేతికత, క్రీడలు, మానవత్వం, వ్యవసాయం, సంస్కృతి, పరీక్షల సన్నద్ధతవంటి అనేక ఆసక్తికరమైన అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించుకుందాం.

### సాంకేతిక భవిష్యత్తుకు మార్గదర్శనం

ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మకమైన భారత్ మండపంలో 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' అత్యంత వైభవంగా జరిగింది. అనేక దేశాలకు చెందిన అగ్ర నాయకులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక ఆవిష్కర్తలు, స్టార్ట్-అప్ రంగ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు. కృత్రిమ మేధ శక్తిని భవిష్యత్తులో ప్రపంచం మానవాళి అభ్యున్నతి కోసం ఎలా ఉపయోగించుకోగలదో స్పష్టం చేయడానికి ఈ సమ్మేళనం ఒక చారిత్రక మైలురాయిగా నిలిచింది. ఈ అంతర్జాతీయ వేదికపై నేను ప్రపంచ నాయకులతో, అగ్రశ్రేణి సాంకేతిక సంస్థల సీఈఓలతో సమావేశమయ్యాను. అక్కడ ఏర్పాటు చేసిన ఏఐ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన రెండు ప్రధాన ఉత్పత్తులు ప్రపంచ దేశాల దృష్టిని విశేషంగా ఆకర్షించాయి:

### పాడి పరిశ్రమలో కృత్రిమ మేధ

ప్రముఖ సంస్థ అమూల్ ప్రదర్శించిన సాంకేతికత అందరినీ ఆకట్టుకుంది. పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాల దిగుబడి అంచనా, రైతుల రోజువారీ డైరీ లెక్కలను కృత్రిమ మేధ సహాయంతో ఎంత కచ్చితంగా సులభంగా నిర్వహించవచ్చో ఈ నమూనా అద్భుతంగా వివరించింది. మన పురాతన జ్ఞాన సంపదను, లిఖిత ప్రతులను ఏఐ ద్వారా ఎలా సంరక్షిస్తున్నామో చూసి ప్రపంచ నాయకులు ఆశ్చర్యపోయారు. ఈ ఎగ్జిబిషన్‌లో 'శుశ్రుత సంహిత' ప్రతులను డిజిటలైజ్ చేసిన విధానాన్ని దశలవారీగా ప్రదర్శించారు. మొదటి దశలో పాడైపోయిన ఇమేజీల నాణ్యతను మెరుగుపరచడం, రెండవ దశలో దాన్ని యంత్రం చదవగలిగే వచనంగా మార్చడం, మూడవ దశలో ఏఐ అవతార్ ద్వారా ఆ వచనాన్ని స్పష్టంగా చదివించడం, మరియు చివరి దశలో ఆ అపారమైన జ్ఞానాన్ని భారతీయ, విదేశీ భాషల్లోకి అనువదించడం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సదస్సులో భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన మూడు 'మేడ్ ఇన్ ఇండియా' ఏఐ మోడళ్లను కూడా ప్రారంభించడం మన సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనం.

### భారతీయ సంతతి ఆటగాళ్ల ముద్ర

"ఆడేవారు వికసిస్తారు" అనేది అక్షర సత్యం. క్రీడలు భౌగోళిక సరిహద్దులను చెరిపేసి మనుషులను ఏకం చేస్తాయి. ప్రస్తుతం జరుగుతున్న టీ-20 క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్‌లను మీరు గమనిస్తే ఒక ఆసక్తికరమైన విషయం బోధపడుతుంది. విభిన్న దేశాల జెర్సీలు ధరించి మైదానంలో ఆడుతున్న అనేక మంది క్రీడాకారుల పేర్లు వినగానే వారు మన భారతీయ మూలాలు ఉన్నవారని అర్థమవుతుంది. కెనడా జట్టు: ఈ జట్టులో అత్యధికంగా భారత సంతతి ఆటగాళ్లు ఉన్నారు. కెప్టెన్ దిల్‌ప్రీత్ బాజ్వా (పంజాబ్), నవనీత్ ధలివాల్ (చండీగఢ్), హర్ష్ ఠాకర్, శ్రేయస్ మోవా తదితరులు కెనడాతో పాటు భారత్‌కు కూడా గర్వకారణంగా నిలుస్తున్నారు.

అమెరికా జట్టు: కెప్టెన్ మోనాంక్ పటేల్ గుజరాత్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడారు. అలాగే సౌరభ్ (ముంబై), హర్మీత్ సింగ్, మిలింద్ కుమార్ (ఢిల్లీ) వంటి వారు అమెరికా జట్టులో కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఒమన్ - ఇతర జట్లు: ఒమన్ జట్టులో జతీందర్ సింగ్, వినాయక్ శుక్లా, కరణ్, జయ్ వంటి ఆటగాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. న్యూజి లాండ్, యూఏఈ, ఇటలీ జట్లలో కూడా మన వారు తమదైన ముద్ర వేస్తున్నారు. భారతీయులు ఎక్కడికి వెళ్లినా తమ మూలాలను మర్చిపోకుండా, తాము నివసించే దేశ ప్రగతికి ఎలా తోడ్పడతారో చెప్పడానికి వీరే ప్రత్యక్ష ఉదాహరణలు.

## మరణంలోనూ జీవించడం

తమ కన్నబిడ్డను కోల్పోవడం కంటే గొప్ప విషాదం తల్లిదండ్రులకు మరొకటి ఉండదు. కేరళకు చెందిన ఆలిన్ షెరిన్ అబ్రహాం అనే పది నెలల పసికందు అకాల మరణం అత్యంత బాధాకరం. ఆమె భవిష్యత్తు కలలు మొగ్గదశలోనే కనుమరుగయ్యాయి. కానీ ఆ తీవ్రమైన విషాదంలోనూ ఆలిన్ తల్లిదండ్రులు అరుణ్, షెరిన్ తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించడమే కాకుండా, గర్వపడేలా చేసింది. వారు తమ పసి కందు అవయవాలను దానం చేసి అత్యంత పిన్న వయస్కురాలైన అవయవ దాతగా ఆలిన్‌ను చరిత్రలో నిలిపారు. భారతదేశంలో అవయవ దానం పట్ల క్రమంగా అవగాహన పెరుగుతోంది. ఇలా దానం స్వీకరించిన వారు సాధిస్తున్న విజయాలు అనన్యం:

## బానిసత్వ చిహ్నాల తొలగింపు

స్వాతంత్ర్య అమృత మహోత్సవాల వేళ ఎర్రకోట సాక్షిగా మనం ఐదు ప్రాణశక్తులను సంకల్పించాము. అందులో ముఖ్యమైనది బానిసత్వ మనస్తత్వం నుండి విముక్తి పొందడం. వలసవాద చిహ్నాలను తొలగిస్తూ, మన స్వదేశీ, సాంస్కృతిక వారసత్వానికి తగిన గుర్తింపును ఇవ్వడంలో మన రాష్ట్రపతి భవన్ ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. ఫిబ్రవరి 23వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న 'రాజాజీ ఉత్సవ్' ఇందుకు ప్రతీక. స్వతంత్ర భారతదేశానికి తొలి భారతీయ గవర్నర్ జనరల్‌గా సేవలందించిన శ్రీ సి. రాజగోపాలాచారి (రాజాజీ) విగ్రహాన్ని రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో ఆవిష్కరిస్తున్నారు. దశాబ్దాలుగా అక్కడ ఉన్న బ్రిటిష్ ఆర్కిటెక్ట్ ఎడ్విన్ లుట్యెన్స్ విగ్రహాన్ని తొలగించి, ఆ స్థానంలో రాజాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం మన జాతీయ స్వాభిమానానికి ప్రతీక. అధికారాన్ని ఒక పదవిగా కాకుండా సేవగా భావించిన రాజాజీ ఆత్మ సంయమనం, స్వతంత్ర చింతన నేటి తరానికి ఆదర్శం.

## ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తత

నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు, ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' ఆర్థిక మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సీనియర్ సిటిజన్ల జీవితకాల పొదుపు మొత్తాన్ని, పిల్లల చదువుల కోసం దాచుకున్న డబ్బును మోసగాళ్లు క్షణాల్లో కాజేస్తున్నారు. "నేను పోలీసు అధికారిని లేదా కస్టమ్స్ అధికారిని" అంటూ ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసి, వ్యక్తిగత వివరాలు లాగుతున్నారు.

అలాగే అప్‌డేట్ పేరుతో వచ్చే నకిలీ లింకులు, మెసేజ్‌ల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బ్యాంకులు మీ ఖాతా భద్రత కోసమే రీ కేవైసీ చేయమంటాయి. కానీ, దాన్ని అధికారిక బ్యాంకు బ్రాంచ్ లేదా వారి అధికారిక యాప్ ద్వారా మాత్రమే చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, ఆధార్ వివరాలు లేదా పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకూడదు. ఎప్పటికప్పుడు పాస్‌వర్డ్‌లు మార్చుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆర్బీఐ నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత ప్రచారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

## ఆధునిక వ్యవసాయం

మన రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాదు, ఈ భూమాతకు నిజమైన సంరక్షకులు. సంప్రదాయ వ్యవసాయానికి ఆధునిక సాంకేతికతను జోడించి వారు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఒడిశాకు చెందిన హిరోద్ పటేల్ ఈ యువ రైతు ఇంటి గ్రేటెడ్ ఫార్మింగ్ (సమగ్ర వ్యవసాయం) ద్వారా ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఒకే వ్యవసాయ కుంట వద్ద చేపల పెంపకం, దాని చుట్టూ అరటి, జామ, కొబ్బరి తోటలు, పైన తీగ జాతి కూర గాయలు పండిస్తూ అదనపు ఆదాయంతో పాటు భూమి, నీటి వనరులను సమర్థవంతంగా వినియో గిస్తున్నారు. త్రిస్సూర్ జిల్లాలోని ఒక గ్రామంలో స్థానిక, మూలికా, ఇతర రాష్ట్రాల రకాలతో కలిపి ఏకంగా 570 రకాల వరి ధాన్యాన్ని పండిస్తూ విత్తన వారసత్వాన్ని కాపాడుతున్నారు.

భారతదేశం నేడు 15 కోట్ల టన్నులకు పైగా బియ్యాన్ని ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా అవతరించింది. కర్ణాటకకు చెందిన నంజన్‌గుడ్ అరటిపండ్లు, మైసూరు తమలపాకులు విమాన మార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూ అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్నాయి.

## సాంస్కృతిక పునరుజ్జీవనం:

గత ఏడాది ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో ఉప్పొంగిన జన సముద్రం, భక్తి ప్రవాహం మనందరికీ గుర్తే. సరిగ్గా అటువంటి పవిత్రమైన స్ఫూర్తి ఉత్తరం నుండి దక్షిణానికి విస్తరిస్తోంది. కేరళలోని భరతప్పుళ నది ఒడ్డున ఉన్న తిరునావాయాలో శతాబ్దాల నాటి సంప్రదాయమైన 'మామంగం' (మహా మాఘ పండుగ లేదా కేరళ కుంభ్) తిరిగి పురుడు పోసుకుంది. దాదాపు రెండు వందల యాభై ఏళ్లుగా మరుగున పడిన ఈ మహా క్రతువును, ఎటువంటి ప్రచార ఆర్భాటం లేకుండానే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మన సనాతన సంస్కృతికి మరియు జాతీయ సమగ్రతకు ప్రతీక.

## అమ్మ జయలలితకు ఘన నివాళి

మహిళా సాధికారతకు, పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన అద్భుత నాయకురాలు 'అమ్మ' జె. జయలలిత గారి జయంతి ఫిబ్రవరి 24న సందర్భంగా ఆమెను స్మరించుకోవడం మనందరి బాధ్యత. తమిళనాడు ప్రజల హృదయాల్లో ఆమె స్థానం చిరస్థాయిగా నిలిచిపోయింది. రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణలో ఆమె చూపిన కఠినత్వం, దేశభక్తి, సాంస్కృతిక వారసత్వం పట్ల ఆమెకున్న గౌరవం ఆదర్శనీయం. ఆమెకు నా ఘన నివాళులు.

ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతోంది, త్వరలో రంగుల పండుగ హోలీ రాబోతోంది. మీ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోండి. అలాగే పండుగల షాపింగ్‌లో 'వోకల్ ఫర్ లోకల్' మంత్రాన్ని మర్చిపోవద్దు. విదేశీ వస్తువులను పక్కనపెట్టి, స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసి 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణంలో భాగస్వాములు కండి.

♣♣♣

# భారత్- నేపాల్ సంబంధాలపై బాలెన్ షా విజయం ప్రభావం!

హిమాలయ దేశమైన నేపాల్ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఇటీవల మార్చి 5న జరిగిన ఎన్నికల్లో నేపాల్ ప్రజలు సరికొత్త చరిత్రను లిఖించారు. పాత రాజకీయాలను పక్కనబెట్టి, మార్పు వైపు అడుగులు వేశారు. ప్రధానమంత్రి అభ్యర్థి బాలేంద్ర "బాలెన్" షా నేతృత్వంలోని 'రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ' (ఆర్ఎస్పి) ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని నమోదు చేసింది. ప్రత్యక్షంగా ఎన్నికలు జరిగిన 165 స్థానాలకు గానూ ఏకంగా 120 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, దశాబ్దాలుగా పాతుకుపోయిన సాంప్రదాయ రాజకీయ పార్టీలను పూర్తిగా తుడిచిపెట్టేసింది.

### సాంప్రదాయ రాజకీయాలకు ముగింపు

కేపీ శర్మ ఓలి ప్రభుత్వాన్ని గద్దె దించిన సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత వచ్చిన ఈ చారిత్రక విజయం, ప్రజలు పాత తరహా రాజకీయాలను ఎంతగా తిరస్కరిస్తున్నారో స్పష్టం చేస్తోంది. దశాబ్దాలుగా భారతదేశ దౌత్య విధానం నేపాలీ కాంగ్రెస్, సీపీఎన్-యూఎంఎల్ వంటి పాతపార్టీల చుట్టూనే తిరిగేది. కానీ బాలెన్ షా రాకతో ఆ పాత శకానికి తెరపడింది. తెరవెనుక మంతనాలు, వృద్ధ నేతలతో జరిపే చర్చల యుగం ముగిసిపోయిందని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

### ఎవరీ బాలెన్ షా?

2025 చివర్లో ఆర్ఎస్పిలో చేరడానికి ముందు ఆయన ఖాట్మండు మేయర్‌గా తనదైన ముద్ర వేశారు. విశేషమేమిటంటే ఆయన ఒక స్ట్రక్చరల్ ఇంజనీర్. పైగా ఆయన తన మాస్టర్స్ డిగ్రీని బెంగళూరులోనే అభ్యసించడం గమనార్హం. సాంప్రదాయ రాజకీయ నాయకుల్లా కాకుండా, దాదాపు 3.5 మిలియన్ల ఫాలోవర్లతో సోషల్ మీడియా ద్వారా ప్రజలతో ఆయనకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. రాజీలేని జాతీయవాదిగా, 'నేపాల్ ఫస్ట్' (ముందు నేపాల్) అనే విధానంతో పారదర్శకమైన పాలన అందిస్తానని ఆయన ప్రజల మనసులు గెలుచుకున్నారు.

### భారత్ ముందున్న సవాళ్లు

బాలెన్ షా న్యూఢిల్లీతో సంబంధాలను కేవలం చారిత్రక బంధంగా కాకుండా, 'సమానత్వం' ప్రాతిపదికన నిర్మించుకోవాలని చూసే దృఢమైన నాయకుడు. గతంలో ఆయన 'గ్రేటర్ నేపాల్' మ్యాప్ వివాదం లేవనెత్తడం, రాజధానిలో భారతీయ సినిమాలపై తాత్కాలిక నిషేధం విధించడం వంటి చర్యలు ఆయన జాతీయవాదానికి ప్రతీకలు. ఇప్పుడు పార్లమెంట్‌లో ఏకంగా మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండటంతో, 1950 శాంతి-స్నేహ ఒప్పందం, కాలాపానీ-లిపులేఖ్ సరిహద్దు వివాదాల వంటి సున్నితమైన అంశాలపై ఆయన మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. కాబట్టి న్యూఢిల్లీ ఇకపై 'జాగ్రత్తగా చేసే దౌత్యం' కన్నా నేపాల్ సార్వభౌమాధికారాన్ని గౌరవించే సాంకేతిక చర్చలకు సిద్ధపడాలి.

### అభివృద్ధి దిశగా అవకాశాలు



కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్‌కు ఇది ఒక అద్భుతమైన అవకాశం కూడా. జాతీయవాద వైఖరి ఉన్నప్పటికీ, బాలెన్ షా ప్రాథమికంగా ఒక ఇంజనీర్. ఫలితాలు రాబట్టడంపై ఆయనకు స్పష్టమైన దృష్టి ఉంది. ఆర్థిక లక్ష్యాలు: 1.2 మిలియన్ల ఉద్యోగాలు సృష్టిస్తానని, దేశ జీడీపీని 100 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేస్తానని, పట్టణ మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. సంకీర్ణ ప్రభుత్వాల వల్ల గతంలో ఆగిపోయిన పెద్ద ప్రాజెక్టులు ఇప్పుడు ఒక బలమైన నాయకుడి రాకతో వేగవంతం కావచ్చు. నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన భారత్, తన 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానం ద్వారా జల విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ వంటి రంగాల్లో నేపాల్‌కు అండగా నిలిస్తే ఇరు దేశాల మధ్య బలమైన ఆర్థిక భాగస్వామ్యం ఏర్పడుతుంది.


### విదేశాంగ విధానం - సమతుల్యత

దౌత్యపరంగా బాలెన్ షా 'సమతుల్య సంబంధాలు' అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతారు. గత నేతల వలె 'భారత్ అనుకూల' లేదా 'చైనా అనుకూల' ముద్ర వేసుకోకుండా, నేపాల్ ప్రయోజనాల కోసం భారత్, చైనా, అమెరికాలతో సమాన దూరంలో, సమాన గౌరవంతో వ్యవహరించాలని ఆయన భావిస్తున్నారు. ఈ మూడు అగ్రరాజ్యాల పట్ల ఆయన గతంలో సోషల్ మీడియాలో నిరాశ వ్యక్తం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. భారతదేశం ముందున్న అతిపెద్ద సవాలు ఏమిటంటే.. షా అనుసరిస్తున్న 'నేపాల్ ఫస్ట్' విధానం, అనుకోకుండా 'చైనా ఫస్ట్' వైపు మొగ్గు చూపకుండా చూసుకోవడం. కొత్త ప్రధానమంత్రి ఆశిస్తున్నట్లుగా రెండు దేశాల మధ్య మరింత లావాదేవీలతో కూడిన, గౌరవప్రదమైన ద్వైపాక్షిక సంబంధాలను నెలకొల్పుతూనే, సాంస్కృతిక, భౌగోళిక పరంగా నేపాల్‌తో ఉన్న మన ప్రత్యేక బంధాన్ని భారత్ నొక్కి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జోన్‌ల వారీగా ప్రశిక్షణ కార్యక్రమాలు


















Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com